# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**జనవరి - 2017**

సంపుటి- 43 సంచిక : 01



**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**


**ఈ సంచికలో...**


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు | -05 |
| మరుపురాని మనిషి మైనేని | -08 |
| స్ఫూర్తిప్రదాయిని సావిత్రిబాయిపూలే | -09 |
| ఫ్యాప్టో పిలుపు... | -11 |
| ఉద్యమ అభ్యర్థులను ...... | -12 |
| మున్సిపల్ సర్వీస్‌రూల్స్.... | -13 |
| ఇంటింటి కథ | -14 |
| పోరాటాల ఫలితమే... | -17 |
| పాఠశాల విద్యలో డిటెన్షన్ | -19 |
| రాష్ట్ర కౌన్సిల్ దృశ్యాలు | -21 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -25 |
| ప్రశ్నోత్తరాలు | -26 |
| ఉద్యమ వార్తలు | -27 |
| ప్రభుత్వఉత్తర్వులు | -42 |



| | |
|---|---|
| దశాబ్దిచందా : | 1250-00 |
| 5 సం॥ చందా : | 650-00 |
| సం॥ చందా : | 150-00 |
| విడిప్రతి : | 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBINO534641**



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763

Website: www.aputf.org

E-mail: ikyopadhyaya1975@gmail.com


# ఇంత నిరంకుశమా!

ఓవరకు అనుకున్నంతా జరిగింది. మున్సిపల్ స్కూళ్ళలో తెలుగు మీడియం రద్దు అంటూ ప్రకటించేశారు. విద్యా సంవత్సరం మధ్యలో అర్ధంతరంగా విద్యార్థులం దరినీ మీడియం మార్పు చేయాలని నిర్ణయించారు. దీనికి ప్రజాభిప్రాయమంటూ ఒక లేబుల్ అతికించారు.

2015 అక్టోబర్ 4న గుంటూరులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశంలో వచ్చిన అభిప్రాయ మాటేమిటి? 94% ప్రతినిధులు ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలని, ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియములు కొనసాగాలని చేసిన తీర్మానాన్ని మన రాష్ట్ర విద్యామంత్రి సాక్షిగా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు గదా. ఇంతలోనే ప్రజాభిప్రాయం మారిపోయిందా? ఇంత నిరంకుశమా? తెలుగు భాష పేరు పెట్టుకొన్న ప్రభుత్వం తెలుగు భాషకు, తెలుగుజాతికి ఇంత ద్రోహం చేస్తుందా?

జనం ఇంగ్లీషు కావాలంటున్నారు నిజమే. దానర్థం పిల్లలకు ఇంగ్లీషు భాష బాగా నేర్పమని. అంతేగాని ఇంగ్లీషు మీడియం కావాలని కాదు. తెలుగు మీడియం వద్దనీగాదు. కనీసం తమ మాతృభాషలో తాము చదువుకొనే హక్కు కూడా పిల్లలకు లేదా? ఏకపక్షంగా అసలు తెలుగు మీడియమే లేకుండా ఎలా చేస్తారు? పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగుతున్నదిగదా! పిల్లలకు వారికిష్టమైన మాధ్యమం ఎంచుకొనే స్వేచ్ఛ ఉందిగదా!

వ్యక్తి వికాసానికీ, విజ్ఞాన సముపార్జనకు మాతృభాష ప్రాధాన్యత గురించి ఎంతోమంది విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ఎన్నో ప్రయోగాలు చేసి ఋజువులు చూపారు. ఇంగ్లీషు మీడియం అంటూ ఎగబడుతున్న తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల అవగాహనా శక్తి ఏ మేరకు ఉందో ఇటీవల ప్రపంచంలోని ప్రముఖ యూనివర్శిటీల ప్రొఫెసర్లు విద్యార్థులు పరిశోధించి తేల్చిన సారాంశం ఏమిటి? మాతృభాషలో చదివిన పిల్లలకే అవగాహన శక్తి ఎక్కువగా వున్నట్లు ప్రకటించలేదా! ఇవేవీ మన పాలకులకు పట్టవా!

ఇప్పుడు సమస్య మనముందుకొచ్చేసింది. ఇది ఉపాధ్యాయుల సమస్యో, విద్యార్థుల సమస్యో, తల్లిదండ్రుల సమస్యో గాదు. ఇది ఒక జాతి గౌరవానికీ ఆత్మాభిమానానికీ సంబంధించిన సమస్య. తెలుగుజాతి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. ఇందులో కార్పొరేట్ సంస్థల పలుకుబడి, గ్లోబలైజేషన్ ప్రభావం, బహుళజాతి కంపెనీల ప్రయోజనమూ దాగి ఉండవచ్చు. వాళ్ళ సంస్థలకు నాలుగు ఇంగ్లీషు ముక్కలు మాట్లాడగల్గిన ఉద్యోగుల అవసరం ఉండవచ్చు. అయినంతర మాత్రాన తెలుగు జాతిని ఇంతగా దిగజార్చి ప్రపంచముందు నిలబెట్టే హక్కు వీళ్ళకు ఎవరిచ్చారు.?

ఇప్పటికైనా మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి. ప్రాథమిక విద్యలో ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా మాత్రమే బోధించాలి. అన్ని ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలను కొనసాగించాలి. పిల్లలకు వారి ఇష్టమైన మాధ్యమం ఎంచుకొనే స్వేచ్ఛ కల్పించాలి. పట్టణాల్లో పెరుగుతున్న జనభా ప్రాతిపదికన పేద, మధ్యతరగతి పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ పాఠశాలలను విస్తరించాలి. లేకుంటే మేధావులను భాషాభిమానులను, విద్యార్థులను, స్వచ్ఛంద సంస్థలను, తల్లిదండ్రులను సమీకరించి ఉద్యమ మార్గం పట్టక తప్పదు.

# జాతీయం అంతర్జాతీయం

### మతతత్వంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మతం పేరుతో ఓటు అడగడం ఎన్నికల చట్టం ప్రకారం అవినీతి కిందికి వస్తుందని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ఎన్నికల్లో అభ్యర్థులు మతం, కులం, భాష పేరుతో ఓటు అడగడం కన్నా పెద్ద నేరం ఏముంటుందని వ్యాఖ్యానించింది. దేవుడికి మనిషి మధ్య వున్న సంబంధం వ్యక్తిగత విషయం. దీంట్లో రాజ్యానికి ఎలాంటి సంబంధం వుండరాదని సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పింది. మనది లౌకిక రాజ్యాంగ విధానం. కాబట్టి మతాన్ని, రాజకీయాలను కలగాపులగం చేయరాదని, ఎన్నికలను లౌకిక విధానానికి అనుగుణంగానే జరపాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. లౌకిక రాజ్యంలో మతాన్ని లౌకిక కార్య కలాపాల్లోకి ఎలా తీసుకువస్తారని ప్రశ్నించింది.

హిందూత్వ కేసులో 1995లో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ జెయస్ వర్మ ఇచ్చిన తీర్పు "హిందూత్వ, హిందూయిజం అన్నది ఉపఖండంలో ప్రజల జీవన విధానమని, ఆదోక మతం కాదని ఆ తీర్పులో పేర్కొంది. హిందూత్వ పేరుతో ఓట్లు అడగడం ప్రజా ప్రాతినిధ్య చట్టానికి విరుద్ధం కాదని స్పష్టం చేసింది" నేటి తీర్పు దీనికి భిన్నమైనది. భారతదేశ లౌకిక, ప్రజాతంత్ర విలువలకు చేకూరిన విజయం ఈ తీర్పు.

### అస్పృశ్యతపై సర్వే

తమ సమీప దళితుల పట్ల అస్పృశ్యతా భావం, అంటరానితనంతో మెలిగే వారు ఎందరు? కులవివక్షత నేటికీ ఎలా కొనసాగు తోంది? అనే విషయమై ఇటీవల SARI (Social attitude research for India) అనే సర్వే జరిగింది. ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్‌లలో 2740మందిపై జరిపిన ఈ సర్వేలో పిల్లలకంటే పెద్దలు ఎక్కువ కుల వివక్షత కల్గివున్నారని తేలింది. ఢిల్లీలో 40% దళితేతర కుటుం బాలు అస్పృశ్యతా భావంతో ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో ఆ కుటుంబాల సంఖ్య 60%గా వుంది. ఉత్తర ప్రదేశ్‌లో వ్యక్తులుగా 70%మంది దళితేతరులు అంటరానితన భావంతో వున్నారు. అందులో 25-44 వయస్సువాళ్ళు ఎక్కువగా వున్నట్లు సర్వే తెలిపింది.

### పాఠ్య పుస్తకాలపై యునెస్కో సూచనలు

అన్ని దేశాలు పాఠ్యపుస్తకాలను పున:సమీక్షించి స్త్రీ పురుష సమానత్వం, పర్యావరణ పరిరక్షణ వంటి విలువలకు ప్రాధాన్యత కల్గించాలని యునెస్కో ఇటీవల వెలువరించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్టులో తెలిపింది. ఇటువంటి విలువలు విద్యార్థులలో నాటుకొనే విధంగా సెకండరీ విద్యలో పాంఠ్యాంశాలు ఉండాలంది. పాఠ్యా పుస్తకాలు కేవలం జ్ఞానం అందించేవిగా ఉండకూడదని, విలువలు పెంపొందించే సాధనాలుగా వుండాలని సూచించింది. సామాజిక విలువలు, రాజకీయ అస్థిత్వాలు, ప్రపంచ చరిత్ర విద్యార్థులు అవగాహన చేసుకొనే విధంగా పాఠ్య పుస్తకాలు ఉండాలని, అందులో నూతన శాస్త్ర ఆవిష్కరణలు ఎప్పటికప్పుడు పొందుపర్చాలని తెలిపింది.

### PISA రిపోర్టు - 2015 విడుదల



15 సంవత్సరాలు నిండిన పిల్లలు పాఠశాలల్లో ఏం నేర్చుకొన్నారు. నేర్చు కొన్నదాన్ని జీవితంలో ఎలా వినియోగించ గలుగుతున్నారు అనే విషయాలపై మూడే ళ్ళకు ఒకసారి నిర్వహించే అంతర్జాతీయ విద్యార్థి ప్రతిభా పాటవాల రిపోర్టు PISA (Programme for International Student Assessment) రిపోర్టు డిసెంబర్ 14, 2016న విడుదలైంది. 2000 నుండి ప్రతి మూడేళ్ళకు విడుదలయ్యే ఈ రిపోర్టు 72 దేశాల్లో, 5,40,000మంది విద్యార్థులపై జరిపిన సర్వే ఆధారంగా వెలువరిస్తారు. రీడింగ్, సైన్స్, మ్యాథ్స్‌లలో విద్యార్థుల ప్రతిభ కొలుస్తారు. ఈసారి సింగపూర్ మూడింటిలో మొదటి స్థానంలో నిలిచింది. రీడింగ్‌లో రెండవ స్థానంలో కెనడా, మూడవ స్థానంలో హాంకాంగ్, నాల్గవస్థానంలో ఫిన్లాండ్, ఐదవ స్థానంలో ఐర్లాండ్ నిలిచాయి. దక్షిణ కొరియా 7వ స్థానం, జపాన్ 8వ స్థానం, అమెరికా 24 స్థానంలో నిలిచాయి.

సైన్స్ విభాగంలో జపాన్ 2వ స్థానం, ఈస్టోనియా 3వ, చైనా 4వ, ఫిన్లాండ్ 5వ స్థానాలలో వుండగా అమెరికా 25వ స్థానంలో వుంది. గణితంలో చైనా (హాంకాంగ్) 2వ స్థానంలో నిలువగా, మూడవ స్థానంలో మకావ్ (చైనా), నాల్గవస్థానంలో తైపీ(చైనా), ఐదవ స్థానంలో జపాన్ నిలిచాయి. ఫిన్లాండ్ 12వ స్థానంలో, అమెరికా 39వ స్థానంలో వున్నాయి.

నిత్య జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు ఎటువంటి పరిష్కారాలు చూపుతారు అనే వైపుగా ఈ పరీక్ష వుంటుంది. ప్రపంచంలో అనేక దేశాలు ప్రతిష్టాత్మకంగా ఈ రిపోర్టు చూస్తాయి. మన ప్రభుత్వాలు ఏమి చేస్తాయో వేచి చూద్దాం.

### నోట్ల రద్దు విఫలయత్నం!

నోట్ల రద్దు నల్లధనాన్ని అరికట్టకపోగా దేశ ఆర్థిక వ్యవస్థే సార్వత్రిక మాంద్యంలో పడే ప్రమాదం కనిపిస్తోందని ప్రఖ్యాత ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. నల్లధనాన్ని వెలికి తీస్తానని చెప్పి నోట్ల రద్దు ప్రకటించిన కేంద్రం ఇంతవరకు ఎంత నల్లధనం వెలికి వచ్చిందో ఎందుకు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రాకుండా మిగిలిపోయిన నగదు చాలా తక్కువ మొత్తంలో మాత్రమే వుందని, నల్లధనం నివారించడంలో ఇది వైఫల్యమేనని స్పష్టం చేశారు. ప్రజల వద్ద వున్న నగదు అంతా బ్యాంకులకు చేరడంతో చేతిలో నగదు సరిపడాలేక కార్మికులు, రైతులు, వ్యాపారులు, చిన్న పరిశ్రమలు తదితర ఆర్థికరంగమంతా తీవ్రంగా దెబ్బతిందన్నారు. అసంఘటిత రంగం 85% దెబ్బతినిందని, ఇది జిడిపిలో 50% ప్రభావం చూపు తుందని విశ్లేషించారు. ప్రజా సంక్షేమ రంగాలకు కేటాయింపులో కోత పడుతుందని తెలిపారు.

ప్రజల్లో అక్షరాస్యత, తగిన సాంకేతిక, ఇంటర్నెట్ విజ్ఞానం లేకుండా నగదు రహిత లావాదేవీలు ఎలా సాధ్యం అన్నారు. కేంద్రం చేసిన ఈ అర్థరహిత నిర్ణయం ప్రజలకు 100% నష్టం కల్గించేదని తెలిపారు.




## విజయనగరంలో ఉద్యమ చైతన్య స్ఫూర్తితో


# యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

యుటియఫ్ రాష్ట్ర 42వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు 2016 డిసెంబర్ 11,12 తేదీలలో విజయనగరంలో ఉద్యమ చైతన్య స్ఫూర్తితో జరిగాయి. 11వ తేదీ ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో తొలుత పతాకావిష్కరణలు జరిగాయి. యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి గురజాడ కళాభారతి వరకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయులతో భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన ముందు భాగంలో స్థానిక కళాకారులు పులివేషాలతో, డప్పు వాయిద్యాలతో అలరించారు. ప్రదర్శన అగ్రభాగంలో సంఘ రాష్ట్ర నాయకులు నిలచి ముందుకు సాగారు. ప్లేకార్డులు చేబూని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నినాదాలతో ముందుకు కదిలారు. ఉపాధ్యాయుల నినాదాలతో, యుటియఫ్ జెండాలతో ప్రదర్శన ఆద్యంతం ప్రజలను ఆకర్షించింది.

**బహిరంగ సభ** :

గురజాడ కళాభారతిలో బహిరంగ సభ జరిగింది. విజయనగరం జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మహాసభకు విచ్చేసిన ముఖ్య అతిథులు, రాష్ట్ర నాయకులకు ఆహ్వానం పలికారు.

**రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు** అధ్యక్షతన సభ ప్రారంభం అయింది. సభా ప్రారంభానికి ముందు ఉపాధ్యాయ ఉద్యమ పితామహుల చిత్ర పటాలకు పుష్పమాలంకరణ చేసి, ఘనంగా నివాళులర్పించారు. సభాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు ఉపాధ్యాయ, ఉద్యమ నిర్మాతలు చెన్ను పాటి, అప్పారి, మైనేని, రామిరెడ్డి తదితర నాయకుల త్యాగాల స్ఫూర్తితో యుటియఫ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని పిలుపు నిచ్చారు.





**ఆహ్వాన సంఘం అధ్యక్షులు పిడి కామేశ్వర రావు** సభను ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో నేటి విద్యా వ్యవస్థను కార్పొరేట్ విద్యా రంగం కబళిస్తున్నదన్నారు. దీనిని ఒక సవాళ్ళుగా తీసుకొని ఉపాధ్యాయులు ఉద్యమించాలన్నారు. విద్యా రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నప్పుడే అందరికి సమాన విద్యా వకాశాలుంటాయన్నారు. విద్యా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు.

**మాజీ ఎంపి డా॥ జివిజి శంకరరావు** ప్రసంగిస్తూ పాలక పక్షాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని చిన్న చూపు చూస్తూ, ప్రైవేట్ విద్యా సంస్థలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యారంగ కార్పోరేటీకరణ పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.



**ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ** ప్రధానవక్తగా ఉపన్యసించారు. శర్మ ప్రసంగిస్తూ నాణ్యమైన విద్య పేరుతో విద్యను వ్యాపారమయం చేస్తున్న ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలని ఉపాధ్యా యులకు పిలుపు నిచ్చారు. క్రమంగా ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడమే కాకుండా, గ్రేడుల పేరుతో విద్యార్థులను వేరుచేస్తూ పై చదువులకు అనర్హులుగా చేసే ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. అందులో భాగంగానే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చేపడుతున్నారన్నారు. డిటెన్షన్ పేరుతో విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, ఇంటర్నేట్ సౌకర్యాలు కల్పించకుండా డిజిటల్ తరగతులు నిర్వహిస్తామని చెప్పడం హాస్యాస్పద మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 19800 పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్యకు



దూరమవుతున్న పేద, మధ్యతరగతి, దళిత, గిరిజన, వృత్తిదారులు ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకు జాతీయస్థాయిలో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



**ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏ.అజశర్మ** ప్రసంగిస్తూ అక్షరాస్యతలో రాష్ట్రం 31వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను పెంచి, అందరకూ విద్యను అందు బాటులోకి తెస్తే రాష్ట్ర అక్షరాస్యత పెరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించుకుందాం అనే నినాదంతో ఉపాధ్యాయ, సామాజిక ఉద్యమాలు ముందుకు సాగాలన్నారు.

**కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు** ప్రసంగిస్తూ విద్యారంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న అస్పష్ట నిర్ణయాల వలన ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. ఎయిడెడ్ పాఠశాలల పోస్టులు భర్తీ చేయక పోవడం వలన ఆ వ్యవస్థ మూతపడే దశకు చేరిందన్నారు. మున్సిపల్ పట్టణాలలో పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు నెలకొల్పాలన్నారు. కామన్ స్కూల్ సిస్టమ్ అమలు చేసినప్పుడే అందరికి సమాన విద్య అందుతుందన్నారు.





**రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి** ప్రసంగిస్తూ ప్రభుత్వం విద్యా రంగంలో చేస్తున్న ప్రయోగాల ఫలితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నదన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌పరం చేసేందుకు రంగంసిద్ధం చేస్తున్నారన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్య ప్రభుత్వ రంగంలో ఉందన్న విషయాన్ని పాలకులు గుర్తించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు.

**రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి** ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రప్రథమంగా నిర్వహిస్తున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఉద్యమ చైతన్య స్ఫూర్తితో ఈ ప్రాంత ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ తాయన్నారు. మన్నారు. విద్యారంగ, ఉపాధ్యా య సమస్యల పరిష్కారానికి మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఉద్యమంలో మరింత చురుకుగా పాల్గొనాలన్నారు.



**బహిరంగ సభను ముగిస్తూ రాష్ట్ర కార్యదర్శి డి.రాము** విద్యారంగంలో వస్తున్న మార్పులను యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవడానికి ఐక్య ఉద్యమాల్లో ప్రజల సహకారం తీసుకోవా లన్నారు. వందన సమర్పణ చేశారు.



**మోడల్ టెస్టు పేపర్లు ఆవిష్కరణ**



యుటియఫ్ ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించబడిన 10వ తరగతి మోడల్ పేపర్లు ఈ సందర్భంగా బహిరంగ సభ వేదికపై ఆవిష్కరించారు.

**రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం**

డిసెంబర్ 11వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరం డాచూరి రామిరెడ్డి నగర్, జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభం అయింది. 13 జిల్లాల నుండి హాజరయిన రాష్ట్ర కౌన్సిలర్స్ (ప్రతినిధులుగా) సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తొలుత సంతాప తీర్మానాలను ప్రవేశ పెట్టారు.



అనంతరం ప్రారంభ సభను **సిఐటియు జాతీయ ప్రధానకార్యదర్శి ఎంఏ గఫూర్** ప్రారంభించారు. ఆయన ప్రసంగిస్తూ దేశంలోను, రాష్ట్రంలోను అమలు జరుగుతున్న సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విధానాల పర్యవసానాలను క్రింది స్థాయిల్లోకి తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేస్తున్నా యన్నారు. మధ్యతరగతి వర్గాలలో ప్రధాన సంఘంగా ఉన్న యుటియఫ్ దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రగతిశీల సమాజం కోసం జరిగే ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్మిక వర్గం ఒకవైపు హక్కులు కోల్పోతుంటే, ఉద్యోగులు ఏ విధంగా హక్కులు కాపాడుకోగలరో ఆలోచించాలన్నారు. సిపిఎస్ విధానంపై ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలన్నారు. విద్యారంగంలో ఖాళీ పోస్టుల భర్తీ చేయకుండా, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు మూసివేయడం తగదన్నారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు వేదికగా రాష్ట్ర కౌన్సిల్‌లో నిర్ణయాలు చేయాలని గఫూర్ ఆకాంక్షించారు.

**రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు** అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో లక్ష సభ్యత్వం పూర్తిచేసి అన్ని జిల్లాల కౌన్సిల్ సమావేశాలు పూర్తిచేసినందుకు జిల్లా కమిటీలను అభినందించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు పోరాటాలను ఉధృతం చేయవలసిన తరుణం ఆసన్నమైన దన్నారు. అంకితభావంతో యుటియఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు పనిచేయాలని పిలుపునిచ్చారు.


అనంతరం సంఘ నివేదికను రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రవేశ పెట్టారు. గత సంవత్సరకాలంలో జరిగిన అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర పరిణామాలు, విద్యారంగంలో వచ్చిన మార్పులు వివరించారు. విద్యారంగం ప్రమాదంలో పడిందని, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణను అన్ని శాఖలు ప్రధాన కర్తవ్యంగా తీసుకోవాల న్నారు. సిపిఎస్, ఎయిడెడ్, మున్సిపల్, పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్ తదితర దీర్ఘకాల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమం తీవ్రతరం చేయాలన్నారు.

రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ నివేదికను, ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా ఐక్య ఉపాధ్యాయ నివేదికను, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ ప్రచురణల నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టారు.

డిసెంబర్ 12వ తేదీ జెడ్‌పి సమావేశ మందిరంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం 2వ రోజు కొనసాగింది.



**జెఏసి చైర్మన్ అశోక్‌బాబు సందేశం** రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో జెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు పాల్గొని సౌహార్ద సందేశం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేంతవరకూ ఉద్యమిద్దామని అశోక్‌బాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ మరియు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు ప్రధాన ఎజెండాగా జెఏసి ముందుకు వెళ్తుందన్నారు. సిపిఎస్ రద్దుకై దేశవ్యాప్తంగా కార్మిక, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను ఐక్యంచేసి జాతీయ ఉద్యమం చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఈ పోరాటంలో యుటియఫ్ ముందుండటం అభినందనీయమన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల కోసం పనిచేసే ఉద్యమ అభ్యర్థులనే గెలిపించుకోవాలన్నారు.



**ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు** సందేశమిస్తూ నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పేదలకు అందుతున్న ప్రభుత్వ విద్యను దూరం చేసే పనిలో ప్రభుత్వా లు ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఉపాధ్యాయ సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాల న్నారు.

అనంతరం నివేదికలపై అన్ని జిల్లాల ప్రతినిధులు చర్చలలో పాల్గొని ప్రసంగించారు. చర్చలలో సిహెచ్.రవీంద్ర, ఆర్.మోహనరావు (శ్రీకాకుళం), కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి (విజయనగరం), కె.జాజులు (విశాఖ), డివి రాఘవులు, టి.కామేశ్వరరావు (తూ॥గో॥), పి. జయకర్, బి.గోపీమూర్తి (ప॥గో॥), ఎస్‌పి మనోహర్ కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు (కృష్ణా), కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హను మంతరావు (గుంటూరు), పి.రమణారెడ్డి (ప్రకాశం), కె.తులసీ రాంబాబు, ఎన్. నవకోటేశ్వరరావు (నెల్లూరు), ఎం.సోమశేఖర నాయుడు, ఎన్.గుణశేఖర రెడ్డి (చిత్తూరు), ఎస్‌వి సుబ్బరాజు (కడప), డి.రామశేషయ్య (కర్నూలు), ఎస్‌వివి రమణయ్య (అనంతపురం), మహిళా ప్రతినిధులు వాగ్దేవి (శ్రీకాకుళం), సరోజిని (తూ॥గో॥), పి.లీల (కృష్ణా), సిహెచ్.పద్మావతి (గుంటూరు), ఎన్.నాగమణి (కర్నూలు), సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, వెంకటేశ్వరరెడ్డి, మోడల్ స్కూల్ ప్రతినిధి ఎన్.బోసుబాబు, సిఆర్‌టి అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :**

యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వరరెడ్డి ఎన్నికల అధికారిగా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు సహకరించారు.

గౌరవాధ్యక్షులు ఎన్.నర్సింహులు, అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు, సహాధ్యక్షులు కె.విజయగౌరి, ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, కోశాధికారి కె.సంజీవరెడ్డి.

**కార్యదర్శులు :**

కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్‌కె సాబ్జీ, గొంటి గిరిధర్, డి.రాము, ఎస్. జయప్రభ, ఎస్.మహమ్మద్‌జిలాన్, బి.శ్రీదేవి, బి.లక్ష్మిరాజ, ఎం. వెంకటేశ్వరరెడ్డి.

**ఆడిట్ కమిటీ :**

కన్వీనర్ కె.సత్తిరాజు, సభ్యులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.కిషోర్ కుమార్, ఎ.నాగేశ్వరరావు, వివిఎస్‌కె రాజేశ్వరరావు.

**ఐక్యఉపాధ్యాయ :**

ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, సభ్యులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి, టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, సిహెచ్.శ్రీహరి.

**ప్రచురణల కమిటీ :**

చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, కన్వీనర్ కె.నాగభూషణం, సభ్యులు రంగాచార్యులు, యు.రాజశేఖర్, జయకుమార్.

మహాసభలు విజయవంతం కావడానికి కృషి చేసిన ఆహ్వాన సంఘం, జిల్లా కమిటీలకు, కార్యకర్తలకు రాష్ట్ర కమిటీ అభినందనలు తెలిపింది. ప్రతినిధులకు వసతి, భోజనాలకు ఎటువంటి లోపాలు లేకుండా కార్యకర్తలు ఏర్పాటు చేశారు. కార్యకర్తల సహకారం బాగుందని హాజరయిన ప్రతినిధులు ప్రశంసించారు.

# మరుపురాని మనిషి మైనేని



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు, కార్యకర్తలు 'మైనేని' అంటూ ఆత్మీయంగా పిలుచుకునే మైనేని వెంకట రత్నం ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాతల్లో ప్రముఖులు. ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక 'ఐక్యఉపాధ్యాయ'కు మొట్టమొదటి ప్రధాన సంపాదకులు. 1974 ఆగస్టులో చారిత్రాత్మక అవసరంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్, 1975 జనవరిలో మైనేని వెంకటరత్నం సంపాదకత్వంలో ఐక్య ఉపాధ్యాయ మాసపత్రికను ప్రారంభించింది. ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ భౌగోళికంగా రాష్ట్రమంతటా విస్తరించక ముందే ఐక్య ఉపాధ్యాయ రాష్ట్రం నలుమూలలకు విస్తరించింది. 1975లో పత్రిక ప్రారంభం నుండి 1990 వరకూ 15 సం॥లతో పాటు నిర్విరామంగా ప్రధాన సంపాదకులుగా మైనేని ఐక్యఉ పాధ్యాయ పత్రికను నిర్వహించారు.



**ఎన్.కుమార్ రాజా**
**ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు**

మైనేని వెంకటరత్నం కలం యోధులు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలకు అద్దంపడుతూ, ఉపాధ్యాయ ఉద్యమానికి పదును పెట్టేలా ఐక్యఉపాధ్యాయ పత్రికను విద్యా విషయక మాస పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారు. పత్రికను నిర్వహించడమే కాకుండా ఐక్య ఉపాధ్యాయలో పలు రచనలు చేశారు. ఐక్యఉపాధ్యాయ పత్రికలో ఉద్యమ వార్తలతోపాటు, అవినీతి అధికారులపై గుసగుసలు శీర్షిక, సమకాలీన విద్యారంగ, సాహిత్య వ్యాసాలు ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం, సామాజిక చైతన్యం పెంపొందించేలా ఆయన రచనలు ఉండేవి.

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా అమృతలూరులో 1928 అక్టోబరు 29న జన్మించిన మైనేని భాషా ప్రవీణ చదివి, భాషోపా ధ్యాయులుగా ఉపాధ్యాయ వృత్తి ప్రారంభించారు. చెరగని చిరునవ్వు, ఆప్యాయత నిండిన పలకరింపు, పలకరింపులో సాహితీ గుబాళింపు, మాటలో ఖచ్చితత్వం ఆయన స్వంతం. గంభీరమైన కంఠస్వరంతో ఆయన ఉపన్యాసం సభికులను ఆకట్టుకునేది. అవకాశవాదం అంటేనే మండిపడేవారు మైనేని. తన వారైన, పరాయివారైనా మినహాయింపు లేదు. విలువల కొరకు జీవించాలే తప్ప గెలుపు ఓటములు ప్రధానం కాదని అవకాశవాదులను గట్టిగా ఎదుర్కొనే వారు.

మైనేని మంచి కళాకారుడు కూడా. యుటియఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభల గీతాలు వ్రాయించడం, వాటిని గీతాలుగా రూపొందిం చడం, సాంస్కృతిక, సాహిత్య కళారూపాలను ప్రదర్శించడంలోనూ మైనేని మార్గదర్శకత్వం మరుపురానిది. మైనేని మంచి కబడ్డీ ఆటగాడు కూడా. గుంటూరు జిల్లా తూళ్ళూరులో పనిచేస్తున్న ప్పుడు క్రీడల్లో టీచర్సు టీమ్‌ను ఆర్గనైజ్ చేసేవారు.

ఆర్గనైజేషన్ విషయాల్లో కఠినంగా ఉండాలి. నాయకుల, కార్యకర్తల వ్యక్తిగత సంబంధాలలో ఆత్మీయంగా ఉండాలని మైనేని చెప్పేవారు. క్యాంపెయిన్స్ సందర్భంలో కార్యకర్తలపట్ల ఆయన చూపే ఆదరణ, అభిమానం, ప్రోత్సాహం కార్యకర్తలను కార్యోన్ముఖులను చేసేది. నిరంతరం కార్యకర్తలకు ఉద్యమ స్ఫూర్తిని కలిగించేవారు.

ఉపాధ్యాయ ఉద్యమ నేతగానే కాకుండా సామాజిక కార్యక్రమాలలోను మైనేని ముందుండేవారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీలో బాధ్యులుగా కూడా మైనేని పనిచేశారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహించాలని తల పెట్టిన పత్రికకు 'చెకుముకి' అనే పేరును మైనేని సూచించినదే. చెకుముకి పత్రిక ప్రారంభ సన్నాహక సమావేశంలో నెల్లూరులో పాల్గొని తిరిగి విజయవాడ ప్రయాణమై మార్గమధ్యలో 1990 జనవరి 12న మరణించారు. తన కర్తవ్య నిర్వహణలోనే కన్నుమూసిన ధన్యజీవి మైనేని.

మారుతున్న విద్యారంగ పరిస్థితుల్లో, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ విధానాలపై ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ చేబడుతున్న పోరాటాన్ని సాధారణ ఉపాధ్యాయులకు అందించాల్సిన అవసరం ఉన్నది. అందుకు తగిన స్ఫూర్తిని ఉపాధ్యాయులకు మన 'ఐక్యఉపాధ్యాయ' పత్రిక ద్వారా అందించాలి. ఐక్యఉపాధ్యాయ అభివృద్ధికి, సర్క్యులేషన్ పెంపుదలకు కృషి చేయాలి, ప్రతి పాఠశాలకు, ప్రతి ఉపాధ్యాయునికి విద్యారంగ శ్రేయోభి లాషులకు మన పత్రిక అందించడమే ధ్యేయంగా పని చేయాలి. అదే మైనేనికి మనం ఇచ్చే ఘన నివాళి.

**గమనిక : యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.**

# స్ఫూర్తి ప్రదాయిని సావిత్రిబాయిఫూలే



ఆమె జీవిత చరిత్ర చదివితే చలించి పోతాము. స్ఫూర్తి పొందుతాము. భారతదేశంలో అనేకమంది సంఘ సంస్కర్తలలో సావిత్రిబాయి ఒకరు. తొలి ఆదర్శ ఉపాధ్యాయినిగా దేశానికే వన్నె తెచ్చింది. ఈమె జీవితం అన్ని కోణాల నుండి ఆదర్శనీయం. మహిళలపై సామాజికదాడి, అనాగరిక చర్యలు, ఆర్థికదాడి, స్త్రీ అస్థిత్వాన్ని నాశనం చేసే కుట్ర జరుగుతున్న రోజులవి, ప్రపంచంలో జాతి విముక్తి పోరాటాలు జరుగుతున్న రోజులను నిశితంగా పరిశీలించింది. కార్యోన్ముఖురాలు అయింది.

దేశంలో బ్రిటిష్ వారి పాలన ప్రజలను అష్టకష్టాలపాలు చేసింది. ఆనాటి ప్రజల స్థితిగతులు, అవిద్య, సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రి బాయిని కదిలించాయి. అప్పటికే అనేక మంది సంఘ సంస్కర్తలు చేస్తున్న ఉద్యమాలు, కృషి, తపన స్త్రీల పరిస్థితులలో మార్పులకు ప్రేరణ కలిగించింది. ప్రముఖ సంఘ సంస్కర్త, స్వాతంత్ర పోరాట యోధుడు జ్యోతిరావుపూలే సావిత్రి బాయిని వివాహమాడారు. మహారాష్ట్రలో సతారా జిల్లాలో నయగావ్‌లో జన్మించిన ఈమెది కూడా బాల్య వివాహమే. వివాహానంతరం సావిత్రిబాయికి విద్యాభ్యాసం చేసి ఉపాధ్యాయ శిక్షణ నిప్పించారు జ్యోతిరావుపూలే.




**కె.విజయగౌరి**
**యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు**

చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదని నమ్మిన వ్యక్తి. సాంఘిక దురాచారాల చెరనుండి బయట పడాలంటే విద్య అవసరం అని గుర్తించింది.

**కులవ్యవస్థ నిర్మూలనే కర్తవ్యంగా :**

కులవ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజానీకం పట్ల, మంచి సమాజం కోసం ఆమెలో ఘర్షణ, ఆలోచనలను గుర్తించిన జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల ప్రారంభించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. చదువుతో పాటు, స్త్రీలు అస్థిత్వాన్ని నిలబెట్టడానికి తన శక్తి సామర్థ్యాలను వినియోగించింది. పరాయి పాలనలోగల పీడిత ప్రజానీకాన్ని సంఘటిత పరచి స్త్రీలకు మానవ హక్కులు ఉండాలని గళమిప్పిన ఆమె కుల, వర్ణవ్యవస్థపై పోరాడింది. కులమత రహిత సమాజానికి ప్రచారం చేయటానికి కవితలు, కథలు రాసింది.

**ఆనాటి విద్యాస్థితి గతులు :**

బ్రాహ్మణ పిల్లల కోసం కొందరు పండితులు నిర్వహించే వీధి బడులు, ధనవంతులకు, వర్తకులకు ధనవంతులైన రైతుల పిల్లలకు చదువు నేర్పే గ్రామ బడులు ఉండేవి. అగ్రవర్ణ బ్రాహ్మణాధిక్య ధోరణులు కఠినంగా ఉండేవి. శూద్రులు, అతిశూద్రుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు భయంకరం. దళితుల ఉద్ధరణ కోసం సత్యశోధక సమాజ్ ను ఏర్పాటు చేశారు. కుల మత వ్యత్యాసాలు తీవ్రంగా ఉండేవి. మహర్, మాంగ్ కులస్థుల వారికి చదువు ఉండేది కాదు. మహమ్మదీయులకు భాష సమస్య ఉండేది. బాలికలు చదువుకోవడానికి ఎక్కడా అవకాశం లేదు.

**సమాజ పరిస్థితుల అధ్యయనమే ప్రేరణ :**

1848వ సంవత్సరంలో మహారాష్ట్రలోని పూనేలో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను ప్రారంభించింది. ఆమె ప్రధానోపాధ్యాయినిగా 9మంది పిల్లలతో బడి నడిపేది. ఆ బడి 6 నెలల మాత్రమే కొనసాగింది. కొన్ని నెలలు తరువాత మరొక భవనంలో ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం నాటి ఉన్నత వర్గాలకు నచ్చలేదు. ఈ నేపథ్యంలో సావిత్రిబాయిపై వేధింపులకు, భౌతిక దాడులకు పూను కున్నారు. పాఠశాలకు వెళ్లే దారిలో బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. దీనికి మత ఛాందసులు నాయకత్వం వహించారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరల వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరికైనా ధైర్యంగా నా విధి నేను నిర్వర్తిస్తున్నానని చెప్పేది. ఈ పరిస్థితులు గమనించిన జ్యోతిరావుపూలే రక్షణగా ఒక బంట్రోతును ఏర్పాటు చేశాడు.

పట్టువీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంతమంది పుస్తకాలు సేకరించారు. మోరో విఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు పూర్తిగా సహక రించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువుకోసం, విద్యాభివృద్ధికోసం సహకరించాలని దేశానికి విజ్ఞప్తి చేసింది. ఈ కృషిని గుర్తించిన ఆనాటి ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించింది. అప్పటి పర్యవేక్షణ అధికారులు బాలికా విద్యపై వ్యతిరేక భావం తగ్గుతుందని, టీచర్లు విద్యార్థులను ప్రేమిస్తున్నారని అందువలన బాలికలు విద్యపై ఆసక్తి పెంచుకుంటున్నారని ప్రకటించారు.

**ఉత్కృష్టమైన సామాజిక కార్యకర్త :**

తన జీవితాన్ని త్యాగం చేసి విద్యా బోధనకు, బాలికలను చైతన్యం కొరకు అంకితం చేసింది. రచయిత్రిగా కావ్యపూలే, అభంగ్, ప్రకృతి కవితలతో పాటు సామాజిక జానపద అంశాలను తన కవిత్వంలో చూడవచ్చు. భారతదేశ చరిత్రను ఉపన్యసించే సంపుటాలను రాసింది. స్త్రీలు పురుషులతో సమానంగా చూడాలని, మూఢ విశ్వాసాలను దూరంగా పారద్రోలితే మహిళల అక్షరాస్యతకు ఆటంకం ఉండదని జానపద కళారూపాల ద్వారా ప్రచారం చేసింది.

సాంఘిక దురాచారాలపై పెద్దలతో ఘర్షణ పడవలసి వచ్చినా బెదరలేదు. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేసింది. అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు ఆశ్రయాలు ఏర్పాటు చేయించింది. సత్యశోధక సమాజపు మహిళా

విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర, వితంతు వివాహాలు జరిపించింది 1890లో భర్త జ్యోతి రావుపూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే తానే చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తిచేసింది. ఆమె తెగువకు యావత్ భారత దేశము దిగ్భ్రాంతి చెందింది. పురోహితులు లేకుండానే ఆనాడు వివాహాలు జరపడం సాహసకార్యం. భర్త ఆశయాలతో గళం కలిపి స్వతంత్ర వ్యక్తిత్వంతో, మహిళలకు అత్యంత ధైర్యశాలిగా ఆయన అడుగుజాడల్లో నడచి దాంపత్య జీవితం ఇదే అనే సందేశాన్ని భారత మహిళలకు అందజేసింది. తన దగ్గర చదువుకున్న బాలికలు విశాల భారత దేశంలో కుల, వర్ణ, మతతత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు. ఆమె ఇటువంటి మార్పునే ఆశించింది.



సావిత్రి భర్త జ్యోతిరావుపూలే స్వాతంత్రం రావడానికి 120 సం॥లకు పూర్వం అంబేద్కర్ పుట్టి ముందు మరణించారు. కుల,మత వ్యత్యాసాలు నశించాలని తన జీవితాన్నంతా ఆ పోరాటానికే అంకితం చేశాడు. జ్యోతిరావు చరిత్రను అధ్యయనం చేసిన అంబేద్కర్ ఆయన మాటల్లోనే.... నాకు ముగ్గురు గురువులు. అందులో మొదటి గురువు జ్యోతీరావుపూలే.

**సామాజిక సేవలో అంతిమశ్వాస :**

1890 దశకంలో ప్లేగువ్యాధి బారిన పడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకి 2వేలమంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. 1897వ సంవత్సరం మార్చి 10న ఒక పిల్లవాడికి సేవ చేస్తుండగా అదే వ్యాధి సోకి మరణించింది. క్రాంతిబాయిగా ప్రజలందరు పిలుచుకునే సావిత్రి బాయి ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే వుంది. ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోషించటం, సామాజిక దృక్పథం ఉపాధ్యాయులకు ప్రధాన కర్తవ్యమని ప్రభోదించింది.

విద్యా వ్యవస్థకు సూచనలు చేసింది. 1881లో లార్డ్ రిప్పన్, హంటర్ అధ్యక్షతన విద్యా కమీషన్‌ను నియమించేటప్పుడు మాతృభాష లో విద్య ఉండాలని శూద్ర, అతిశూద్ర కులాలవారికి పాఠశాలలు పెట్టాలని, పేదరికం వలన దిగువ కులాల పిల్లలకు 12 సంవత్సరాల వయస్సు వరకు ఉపకార వేతనం మంజూరు చేయాలని, మహర్, మాంగ్ (గిరిజనతెగ) కులస్థులకు ప్రత్యేక పాఠశాలలు పెట్టాలని, 3 నెలలకు ఒకసారి పర్యవేక్షణ, ఉపాధ్యాయులకు శిక్షణ వంటివి హంటర్ విద్యా కమీషన్‌లో చేర్చాలని ప్రతిపాదనలను పూలేదంపతులు సమర్పించారు. విద్యా వ్యవస్థపట్ల విద్య సమాజానికి దారిచూపే తీరు పట్ల వారికి ఎంతో స్పష్టత ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఉపాధ్యాయులంతా పూలే దంపతుల చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**నేటి పరిస్థితి ఏమిటి? :**

ఆడ పిల్లలు అందరూ బడికి వెళ్ళే పరిస్థితులు లేవు, గిరిజన ప్రాంతాలు, కడు పేదరిక కుటుంబాలలో ఆడ పిల్లలు నేటికీ బడులకు వెళ్ళే పరిస్థితులు లేవు. లైంగిక అసమానతలు, ఆర్థిక అసమానతలలో 141 దేశాలలో 134వ స్థానంలో ఉంది. అక్షరాస్యత, లింగ వివక్షత, ఆదాయాలు పరిశీలిస్తే వెనుకబడిన 20 దేశాల్లో భారత్ ఒకటి. లైంగిక వేధింపులు తీవ్రంకావడం, ప్రభుత్వ విధానాలు వలన విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు ఆడ పిల్లలను విద్యకు దూరం చేస్తున్నాయి. 8 కోట్ల 80 లక్షలమంది పిల్లలలో బడి ముఖం తెలియనివారు, మధ్యలో బడి మానేసేవారు ఆడ పిల్లలు 69% ఉన్నారని యునిసెఫ్ గణాంకాలు చెబుతున్నాయి. ఇటువంటి వ్యత్యాసాలు ప్రస్తుత సాంకేతిక యుగంలో కొనసాగుతుండటం ఆందోళన కలిగించే అంశాలుగా ఉన్నాయి. ఉపాధ్యాయులుగా ఈ సందర్భంగా కర్తవ్యోన్ముఖులం కావలసిందే.

**నేటి ప్రభుత్వాల పాత్ర ఏమిటి ? :**

ఆనాటి సావిత్రిబాయి త్యాగాల ఫలితంగా బాలికా విద్య, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు, కులతత్వం, మతతత్వంనకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, అట్టడుగు వర్గాలవారికి బడులు పెట్టి విద్యనందించడం, సమాన మానవ హక్కులు నినాదంగా చేసిన కృషి ఫలితంగా స్వాతంత్ర్యం రాకమునుపు బ్రిటీష్ పాలకుల ఎజెండాలో, స్వాతంత్రం వచ్చాక మన దేశ రాజ్యాంగంలో పై అంశాలన్నింటికీ చట్టభద్రత కల్పించాలని, సమసమాజం కావాలని జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే ఆశించారు. వారి కృషి ఫలితమే నేటి సాంఘిక సంక్షేమ పాఠశాలలు, గిరిజన పాఠశాలలు, గిరిజన పాఠశాలలు, బాలికల పాఠశాలలు. కాని నేటికి కులవ్యవస్థ విద్య అభివృద్ధికి ఆటంకంగానే ఉంది. బడుగు వర్గాల పిల్లలు చదువుకు దూరంగా ఉన్నారు. రాజ్యాంగ పరమైన హక్కులు కాలరాయబడుతున్నాయి. పాఠ్య పుస్తకాలలో మతోన్మాద ధోరణులు సృష్టిస్తున్నారు. బడుగు బలహీన వర్గాలకు సంస్కరణల పేరుతో చదువుకు దూరం చేస్తున్నారు. ఇవన్నీ సమాజాభి వృద్ధికి ఆటంకాలని పరాయి పాలనలోనే గుర్తించాము. ఇటువంటి విధానాలను తొలగించాలి.

ఇంత ప్రగతిశీల భావాలను సమాజానికి అందించిన సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రలు యావత్ భారతదేశానికి తెలియజేయాల్సిన కర్తవ్యం పాలకులపై ఉంది. భారతదేశానికి తొలి భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే. ఆమె ఆదర్శనీయత పాఠశాల విద్యారంగానికి ఎంతో అవసరం. కనుక ప్రభుత్వం జాతీయ మహిలా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని (జనవరి 3) ప్రకటించాలి.

**శ్రమించి పనిచేయండి**
**శ్రద్ధగా అధ్యయనం చేయండి**
**మంచి మార్గంలో నడవండి**

**ఇది ఆమె నినాదం**

**"మనసుల నిండుగా నివాళులర్పిద్దాం, మార్పుకి దగ్గరవుదాం"**

(చరిత్రపుటలు, సావిత్రిబాయి జీవిత విశేషాల సంపుటల నుండి సేకరించిన ఆధారంగా ఈ వ్యాసం)

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై 3 దశల పోరాటానికి ఫ్యాప్టో పిలుపు



పి. బాబురెడ్డి
ఫ్యాప్టో చైర్మన్

**- 2017 జనవరి 23,24 తేదీలలో తాలూకా స్థాయి ధర్నాలు**

**- 2017 ఫిబ్రవరి 13వ తేదీన జిల్లా కేంద్రాలలో ధర్నాలు**

**- 2017 ఫిబ్రవరి 28వ తేదీన రాష్ట్ర స్థాయిలో ధర్నా**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సం॥లు 7 నెలలు దాటినా ఉపాధ్యాయుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నవి. ఫ్యాప్టో నాయకత్వంలో పలు పోరాటాలు నిర్వహించాం. విద్యాశాఖ మంత్రి సమక్షంలో చర్చలు జరిగినప్పటికి సమస్యల పరిష్కారంలో పురోగతి లేదు. విద్యాశాఖ అధికారుల నిర్ణయాల వల్ల క్రొత్త సమస్యలు వస్తున్నాయి. డివైఇఓ ప్రమోషన్స్, విద్యా సంవత్సరం చివరలో సర్దుబాట్లు, మున్సిపల్ టీచర్స్ ట్రైనింగ్స్ ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్ లాంటి ఉపాధ్యాయుల్లో ఆందోళన కల్గిస్తున్నాయి.


ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారానికై ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టాలని ఫ్యాప్టో నిర్ణయించింది. 3 దశల పోరాటం చేస్తున్నట్లు ప్రభుత్వాధికారులకు నోటీసులు ఇవ్వడమైనది. ఉపాధ్యాయులంతా పోరాట కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి.

**ప్రధానమైన డిమాండ్స్ :**

1. సామాజిక భద్రత హరించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని (సిపిఎస్) తక్షణమే రద్దు చేసి, 1980 రివైజ్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.
   కేంద్రం అమలు చేస్తున్న గ్రాట్యుటీని అమలు చేయాలి.
   2003 డిఎస్‌సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలి.
2. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవచూపి రాష్ట్రపతి సవరణ ఉత్తర్వులు పొందాలి. తద్వారా 90% ఖాళీగా వున్న యం.ఇ.ఓ. డైట్ సీనియర్, జూనియర్ లెక్చరర్స్ మరియు జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ పదోన్నతులు ఇవ్వాలి.
3. సిసిఇ విధానం అమలు, పరీక్షల నిర్వహణపై సమీక్ష జరపాలి.
   (ఎ) సిసిఇ బోధనా సామర్థ్యాలకనుగుణంగా హిందీ తదితర సబ్జెక్టులకు పీరియడ్ (పనిభారాన్ని)లను పెంచాలి.
   (బి) విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్‌లోని పరీక్షలు తప్ప అదనంగా పరీక్షలు నిర్వహించరాదు.
   (సి) సమ్మేటివ్ పరీక్షల మూల్యాంకనంలో జంబ్లింగ్ పద్ధతి విరమించుకోవాలి.
   (డి) ఆన్‌లైన్ అప్‌డేషన్, మధ్యాహ్న భోజన పనుల నుండి ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను తొలగించాలి.
4. అప్‌గ్రేడ్ చేసిన పండిట్, పిఇటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత పాఠశాలల్లో ఇంకనూ మిగిలివున్న పండిట్, పిఇటి, ఎస్‌జిటి పోస్టులన్నీ అప్‌గ్రేడ్ చేయాలి.
5. ఎయిడెడ్ టీచర్లకు పదోన్నతులు ఇచ్చి, ఖాళీలన్నింటినీ డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలి.
6. ఖాళీగా ఉన్న డివైఇఓ పోస్టులలో సీనియర్ గ్రేడ్-2 హెచ్‌ఎంలనే నియమించాలి.
   - ప్రతి శాసనసభా నియోజకవర్గ పరిధిలో డివైఇఓ పోస్టు కేటాయించాలి.
7. 10వ పిఆర్‌సి కమీషన్ చేసిన సిఫార్సులన్నింటిపై జిఓలను జారీ చేయాలి.
8. 10 నెలల పిఆర్‌సి బకాయిలు మరియు 2016 సం॥ము రెండు విడతల డిఏలను మంజూరు చేయాలి.
9. రూ.398/- వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.
   (ఎ) 1990-1996 మధ్య రెగ్యులర్ పోస్టులలో అబ్జార్బ్ అయిన స్పెషల్ టీచర్ల సర్వీసు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, పెన్షన్‌కు వర్తింప చేయాలి.
   (బి) ఆయా కేడర్లలో 24 సం॥లు పూర్తిచేసిన టీచర్లకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ స్కేలు పొందుటకు డిపార్ట్‌మెంటల్ పరీక్షల నుండి మినహాయింపు ఇవ్వాలి.
10. 2008 డిఎస్‌సి హామీ పత్రాల టీచర్ల పిఆర్‌సి వేతనాల్లోని వ్యత్యాసాన్ని సవరించాలి.
11. విద్యా సంవత్సరం మధ్యలో ఎటువంటి శిక్షణా తరగతులు (ట్రైనింగ్ క్లాసెస్) నిర్వహించరాదు. వేసవి కాలంలోనే శిక్షణా తరగతులు నిర్వహించాలి.
12. తేది.04.06.2016న ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నిర్ణయించిన హేతుబద్ధీకరణ నిబంధనల ద్వారానే వేసవిలో రేషనలైజేషన్‌ను నిర్వహించాలి.
13. ఉపాధ్యాయుల బదిలీలను, రేషనలైజేషన్ వేసవి కాలం సెలవుల్లోనే నిర్వహించాలి. ఏప్రిల్ 23వ తేదీ నాటికి షెడ్యూల్‌ను ప్రకటించాలి.
14. ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, మున్సిపల్, గురుకులాలు, గ్రంథాలయం అన్ని యాజమాన్యాలలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి హెల్త్‌కార్డ్స్‌లను మంజూరు చేయాలి.
15. 610 జిఓ ప్రభావంతో గత 15 సం॥ల నుండి పదోన్నతులకు నోచుకోని ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలి.
16. వివిధ క్యాడర్ల పదోన్నతులకు సంబంధించి వివిధ జిల్లా డిఇఓలు అడిగిన వివరణలపై వెంటనే స్పందించి ఉత్తర్వులు ఇవ్వాలి.
17. రాష్ట్ర విభజనానంతరం ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో వున్న టీచర్లకు తమ సొంత జిల్లాలకు రావడానికి "అంతర్‌రాష్ట్ర బదిలీల"కు అవకాశం కల్పించాలి.

# ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుందాం




2017 ఫిబ్రవరి-మార్చి నెలలో జరిగే టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన అభ్యర్థులను గెలిపించుకుందాం. అత్యంత ప్రాధాన్యత గలిగిన ఈ నియోజకవర్గాలలో దశాబ్దాల చరిత్ర గలిగి పోరాట పటిమగల ప్రధానమైన సంఘాలు ఒక అంగీకారంతో పోటీ చేయాలని నిర్ణయించాయి.

తూర్పురాయలసీమలో టీచర్ ఎమ్మెల్సీగా విఠపు బాలసుబ్రహ్మణ్యం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, పశ్చిమరాయలసీమ నుండి టీచర్ ఎమ్మెల్సీగా కత్తి నరసింహారెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా డా॥ ఎం.గేయానంద్, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుండి ఎ.అజశర్మలను గెలిపించుకొనుటకు యుటియఫ్, ఎస్‌టియు సంఘాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించడమైనది.

గత ఎన్నికల మాదిరిగానే అధికార పార్టీ తన అభ్యర్థులను పెట్టి ఎలాగైనా గెలిపించుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నది. ఓటర్లపై తమ రాజకీయ ప్రతినిధుల ద్వారా వత్తిడి చేయడం, డబ్బు ఇతర ప్రలోభాలకు టీచర్లను గురిచేయడం గత ఎన్నికల్లో మనం చూశాం. పాలకపక్షం కౌన్సిల్‌లో తమకు ఎదురులేకుండా చేయాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నది.

విద్యా, వైద్యం కార్పొరేటీకరణ అయి ప్రజలకు భారంగా మారాయి. ఏ రంగంలో చూసినా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే తప్ప రెగ్యులర్ నియామకాలు లేవు.

సామాజిక భద్రతగా వున్న పెన్షన్ పథకం రద్దు చేసి, కాంట్రిబ్యూటరీ పెన్షన్ తెచ్చిన పిఎఫ్ఆర్‌డి చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించినవారే తమ అభ్యర్థులను గెలిపించమంటూ మన ముందుకు వస్తున్నారు.

ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు, గ్రాడ్యుయేట్లకు కేటాయించిన ఎమ్మెల్సీ సీట్లలో కూడా కార్పొరేట్లు, కోటీశ్వరులు పోటీచేసి గెలిపించమని ముందుకు వస్తున్నారు.

అందుకే ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఓటర్లు ఈ ఎన్నికల్లో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించాలి. ఉద్యమ ఐక్యత చాటాలి. ఉద్యమాల నుండి వచ్చిన అభ్యర్థులు మన ఉద్యమాలకు, మన పోరాటాలకు అండగా ఉంటారు. శాసనమండలిలోనూ, ప్రాతినిధ్యాలలోను, పోరాటాలలోను మన వాణి వినిపిస్తారు. మనకు అండగా నిలబడు ఉద్యమ అభ్యర్థుల్ని గెలిపించుకుందాం. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం.


**యుటియఫ్, ఎస్‌టియు మరియు అనేక ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు ఉమ్మడిగా బలపర్చిన ఉద్యమ అభ్యర్థులను టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా ప్రథమ (1) ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.**

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ...

18. పదవీ విరమణ అనంతరం పంచాయితీరాజ్, ఎయిడెడ్, మున్సిపల్ టీచర్లకు అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకునే సౌకర్యాన్ని పునరుద్ధరించాలి.
19. అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో నాన్-టీచింగ్ స్టాఫ్ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి. కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించాలి. ఎంఆర్‌సిలకు క్లర్క్‌లను నియమించాలి.
20. నూతన జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదాలోని లోపాలన్నింటిని సవరించాలి.
21. మధ్యాహ్న భోజన తయారీకి ఎఫ్ఏక్యూ బ్రాండెడ్ రైస్‌ను సరఫరా చేయాలి.
22. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, సైకిళ్ళను పంపిణీ చేయాలి.
23. పట్టణ ప్రాంతాల్లో నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలి.
24. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల నుండి మైదాన ప్రాంతాలకు బదిలీలలో అవకాశం కల్పించాలి.
25. అన్ని యాజమాన్య పాఠశాలల్లో "కామన్ పాఠశాల మరియు కామన్ మీడియం" విద్యా విధానాన్ని అమలు పరచాలి.
26. అన్ని నియామకాలను శాశ్వత పద్ధతిలో నిర్వహించాలి. కాంట్రాక్ట్ అధ్యాపకులందరికి పీఆర్‌సి, ఉద్యోగ భద్రతలను కల్పించాలి.
27. వివిధ యాజమాన్యాలలో అపరిష్కృతంగా వున్న సమస్యల పరిష్కారానికై ఫ్యాప్టోతో సమన్వయ సమావేశాలను నిర్వహించాలి. విద్యా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలి.

# మున్సిపల్ సర్వీస్‌రూల్స్ సాధన పోరాట విజయం

## అసంబద్ధాలు తక్షణం సవరించి ఉత్తర్వులు ఇవ్వాలి



ఐ.వెంకటేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

మున్సిపల్ / కార్పొరేషన్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల చేయాలనేది సుదీర్ఘకాలంగా పోరాడుతున్న డిమాండ్. పోరాట ఫలితంగా ఎట్టకేలకు 07.12.2016న 318, 320, 321, 322, 323, 324 ఉత్తర్వులు విడుదలైనాయి. అయితే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన దానికి భిన్నంగా ఈ ఉత్తర్వులు వచ్చాయి. ఎడ్యుకేషన్ రూల్స్‌కు భిన్నంగా కొన్ని అంశాలు ఉన్నాయి. వీటికి తక్షణం సవరించి ఉత్తర్వులు ఇవ్వాలి. అవసరమైతే ఆటంకంగా ఉన్న మున్సిపల్ చట్టాలు సవరించాలి.

1. 07.12.2016 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు అప్పటి వరకు ఖాళీగా వున్న ప్రమోషన్ పోస్టులకు మున్సిపల్ యూనిట్‌గా తక్షణం ప్రమోషన్లు ఇవ్వాలి.
2. 07.12.2016 ముందు నియామకమైన వారికి రిటైర్మెంట్ వరకు ఆదే మున్సిపాలిటీలో కొనసాగటానికి అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి. అంగీకారం వున్న వారిని మాత్రమే జిల్లాలో మున్సిపాలిటీ లకు బదిలీ చేయాలి.
3. కార్పోరేషన్, మున్సిపాలిటీలకు అంతర్‌బదిలీ అవకాశం కల్పించాలి.
4. Based on abilityతో పదోన్నతులు అనేది తొలగించి సీనియారిటీ ప్రకారమే పదోన్నతులు ఇవ్వాలి.
5. ప్రమోషన్స్‌లో 2/3:1/3 కోటా రద్దుచేసి దానిని 70:30గా ఇవ్వాలి.
6. సాధారణ సెలవులు (సాధారణ / ప్రత్యేక) సెలవులు మంజూరు అధికారం ప్రధానోపాధ్యాయులకు ఉండాలి. (ప్రస్తుతం ఎలిమెంటరీ / హైస్కూల్ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు; ప్రధానోపా ధ్యాయులకు డివైఇఓ / కమీషనర్ లు మంజూరు చేస్తున్నారు)
7. ఇతర సెలవులు (కమ్యూటెడ్, అర్ధజీతపు, జీతం నష్టం సెలవులు, సరెండర్ లీవులు వగైరా) మంజూరు అధికారాలు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలి. (ప్రస్తుతం ఈ లీవులు కమీషనర్ మంజూరు చేస్తున్నారు.)
8. మున్సిపల్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కమ్యూటెడ్, అర్ధజీతపు వగైరా సెలవులు మంజూరు అధికారం మున్సిపల్ విద్యాశాఖాధి కారికి ఇవ్వాలి.
   మున్సిపల్ విద్యాశాఖాధికారి పోస్టు మంజూరు చేయాలి.
9. కార్పోరేషన్ ప్రధానోపాధ్యాయులకు సెలవు మంజూరు అధికారం డివైఇఓలకు అప్పగించాలి.
   అన్ని కార్పోరేషన్లకు డివైఇఓ పోస్టులు మంజూరు చేయాలి.
10. ఉన్నత పాఠశాలలో ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కేళ్ళ మంజూరు అధికారం ప్రధానోపాధ్యాయులకు ఉండాలి.
11. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు మంజూరు అధికారం మున్సిపల్ విద్యా శాఖాధికారికి అప్పగించాలి.
12. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టు (ఎల్‌ఎఫ్ఎల్ హెచ్ఎం) నుండి ప్రధానోపాధ్యాయ పోస్టులకు పదోన్నతి అవకాశం కల్పించేలా సర్వీస్ రూల్స్ సవరించాలి.
13. మున్సిపల్ సర్వీస్‌రూల్స్‌తోపాటు ఇతర ప్రధాన సమస్యల పరిష్కరించాలి.

**దశాబ్దకాలంలో మన పోరాటాలు సాధించిన ప్రధాన విజయాలు**

మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రధాన సమస్యల పరిష్కారానికి యుటియఫ్ అనేక రాష్ట్ర సదస్సులు, పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేస్తూ వచ్చింది. ఆ మేరకు ఈ దశాబ్దకాలంలో మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు పరిష్కారంలో యుటియఫ్, పిడిఎఫ్ తరపున ముఖ్య భూమిక పోషించాము. బడ్జెట్ కంట్రోల్ తొలగింపు, 010 జీతాలు సాధన, మున్సిపల్ ఉపాధ్యాయుల నోషనల్ ఇంక్రిమెంట్లు, అర్హతగల తేదీనుండి ఆర్థిక లాభం వర్తింపు, డిఎస్‌సి నియామకాలు, పాఠశాల విద్యాశాఖ నుండి స్కూల్ అసిస్టెంట్, అప్‌గ్రేడేషన్ పోస్టులు, ఆర్ఎంఎస్ఏ పోస్టులు మంజూరు, ఎన్ఓసి మంజూరు అధికారాలు కమీషనర్‌కు బదలాయింపు, పిఎఫ్ పునరుద్దరణను ఆర్థికశాఖ ఆమోదం, ఏపిజిఎల్ఐ వర్తింపు, మున్సిపల్ ఉపాధ్యాయుల హెల్త్‌కార్డు లతో బాటు కర్నూలు, విశాఖ హెల్త్‌కార్డులు వంటి ప్రధాన సమస్యలు పరిష్కరింప చేశాము.

**మున్సిపల్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా యుటియఫ్ చేసిన ప్రధాన పోరాట ఘట్టాలు**

| | | |
|---|---|---|
| 2003 మార్చి 8 | – | మున్సిపల్ ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సు గుంటూరు |
| 2003 ఆగస్టు 4 | – | మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు |
| 2006 జులై 12 | – | మున్సిపల్ సమస్యలు జిల్లా కేంద్రాల లో ధర్నాలు |
| 2008 జనవరి 19 | – | విజయవాడలో రాష్ట్ర సదస్సు |
| 2008 ఫిబ్రవరి 18-20 | – | పట్టణ కేంద్రాలలో ధర్నాలు |
| 2010 జులై 3 | – | మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు |
| 2010 జులై 23 | – | మున్సిపల్ డైరెక్టరేట్ ముట్టడి |
| 2010 అక్టోబర్ 3 | – | మున్సిపల్ సదస్సు నెల్లూరు |
| 2013 జనవరి 8 | – | జిల్లా కేంద్రాలలో ధర్నాలు |
| 2013 నవంబర్ 11-12 | – | హెల్త్‌కార్డుల కోసం పట్టణ, జిల్లా కేంద్రా లలో ధర్నాలు |
| 2015 ఫిబ్రవరి 12,13 | – | మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు |
| 2015 జులై 11 | – | రాష్ట్ర సదస్సు విజయవాడ |
| 2015 ఆగస్టు 21,22 | – | జిల్లా కేంద్రాలలో ధర్నాలు |

సర్వీస్ రూల్స్ ఇతర ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం 2008 మార్చి 12 'చలో అసెంబ్లీ' పిలుపు సందర్భంగా మార్చి 4న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్, ఇతర అధికారులు యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో సదరు చర్చలు జరిపారు. ఆనాడు సర్వీస్‌రూల్స్ రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. తదుపరి 2009 జూన్ 19న డ్రాఫ్ట్ సర్వీస్‌రూల్స్‌పై ప్రత్యేకంగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం జరిపి చర్చించడమైంది. డ్రాఫ్ట్ రూల్స్ రూపొందించిన తర్వాత ఉత్తర్వులు రావడానికి ఏడేండ్లు పట్టింది. ఆనాడు ఉపాధ్యాయ సంఘాలు చెప్పిన దానికి భిన్నంగా ఉపాధ్యాయులకు ఇబ్బంది కల్గించే విధంగా కొన్ని సర్వీస్ నిబంధనలు ఉన్నాయి. ప్రస్తుతం వెలువరించిన ఉత్తర్వులలో ఈ అసంబద్ధాలు తొలగించాలని యుటియఫ్, ఫ్యాప్టో తరపున ప్రాతినిధ్యాలు చేశాము.



# ఇంటింటి కథ

సింగమనేని నారాయణ

గడియారం ఎనిమిది గంటలు చూపుతోంది.

ఆ వేళప్పుడు ఆ ఇల్లంతా హడావుడిగా ఉంటుంది ప్రతిరోజు! ఒక్క ఆదివారమూ, సెలవు దినాలూ తప్ప.

ఆ ఇంటి యజమాని సత్యమూర్తి సరిగ్గా ఎనిమిది గంటలా ఇరవై నిమిషాలకు ఇల్లు వదలాలి. అతనికి 'క్లాక్‌టవర్' దగ్గర ఎనిమిదీ నలభై ఐదుకు బస్సు! తాను ఉద్యోగం చేసే పల్లెకు అది ఏకైక బస్సు! ఆ బస్సు మిస్సయితే ఆ రోజు స్కూల్‌కు పోవటం అనేది మహా ఇబ్బంది అవుతుంది అతనికి. తానున్న ఇంటినుంచీ క్లాక్ టవర్‌కు సరిగ్గా కొలత పెట్టినట్టుగా ఇవరై నిమిషాల ప్రయాణం- అందువల్ల ఖచ్చితంఅ ఇంటినుంచీ ఎనిమిదీ ఇరవైకి బయలుదేరి తీరాలి-ఇందుకోసం ప్రయాణ సంరంభం ఉదయం నిద్రలేచినప్పటి నుంచీ ప్రారంభమౌవుతుంది అతనికి. ఆ సంరంభం అతని ఒక్కనికే అయితే ఫరవాలేదు - ఇంట్లో అతని భార్యతో ముడిపడిన సన్నాహం అది!

సరిగ్గా ఆరు గంటలకు నిద్రలేస్తాడు సత్యమూర్తి - ఆ పాటికే నిద్ర లేవక తప్పదు అతని భార్య సరోజకు-నిద్రలేవగానే కాలకృత్యాలు తీర్చుకొని అరగంట పేపరు ముందు కూర్చుంటాడతను - అప్పటికి ఏడవుతుంది - సరిగా ఏడుగంటలకు అద్దం ముందు నిల్చుని షేవ్ చేసుకుంటాడు. ఆపనీ, తర్వాత స్నానమూ ముగించేసరికి ఏడున్నర వుతుంది. అప్పటినుంచీ వంటింట్లోకి నాలుగయిదుసార్లయినా తిరుగుతాడు - ఎంతవరకు వచ్చింది వంట అంటూ ! అతను సరిగ్గా ఏడూ యాభైకి కంచం ముందు కూర్చోవాలి. ఒక నిమిషం అటూ ఇటూ కావటానికి వీల్లేదు. కడుపునిండా నెమ్మదిగా భోంచెయ్యటం అతని అలవాడు! భోజనంలో ఒక కూరా, పప్పు, చారూ, పెరుగూ తప్పని సరిగా ఉండాల్సిన జాబితా! వీటితోపాటు మధ్యాహ్నం టిఫిన్‌కు రెండు చపాతీలు కూడా తయారు అయివుండాలి! భోజనంలో ఒక చపాతీ వుండి తీరాలి! ఇందుకోసం ఆమె వంట కార్యక్రమం ఆరుగంటల నుంచే ప్రారంభిస్తుంది.

పైన చెప్పినవన్నీ ఒక క్రమంలో తయారు కావాలి కదా! మధ్యలో పిల్లలకు కాఫీలు, వాళ్లకు కావాల్సిన సరంజామాలు చూసి పెట్టటం, పని మనిషికి అంట్లు వెయ్యటం, ఇల్లంతా వూడ్చటం, బట్టలు సర్ది పెట్టడం! ఆ రెండుగంటల సేపట్లో అంతా చకచకా జరిగిపోవాలి! ఇక వాళ్ల పిల్లలిద్దరూ కూడా తొమ్మిదిన్నరకు కాలేజీకి వెళ్లాలి! ఆలోగా వాళ్లకు కూడా ప్రత్యేకంగా టిఫిన్ చేయాలి. ఇల్లంతా పరుగో పరుగు! జీవనవేగం అంటారే అది ఆ ఇంట్లో ఆ మూడు గంటల్లో చూడవచ్చు! సరిగ్గా ఎనిమిదిగంటలా పదినిమిషాలకు భోజనం ముగించి బట్టలు మార్చుకొని, క్యారియర్ బ్యాగ్ చేతపట్టుకొనేసరికి ఎనిమిది ఇరవై అవనే అవుతుంది! అతని ప్రయాణం సరిగ్గా ఆ క్షణంలో ప్రారంభ మౌతుంది...

ఇది ఆ ఇంట్లో రోజూ జరిగే కార్యక్రమం!

ఆ ఇంట్లో ఇద్దరు ఎదిగిన మగ పిల్లలున్నారన్న మాటేకాని ఆ పిల్లల వల్ల ఆ తల్లికేం సుఖం లేదు - పెద్దాడికి ఇరవై ఏళ్ళు - చిన్నాడికి పద్దెనిమిదేళ్ళు. ఒక డిగ్రీ ఫైనలియర్- మరొకడు ఫస్టియర్ - ఇద్దరూ ఇద్దరే! తాము పడుకున్న పరుపుల్ని ఎత్తిపెట్టిరు - తాము తిన్న కంచాలు కడగరు- స్నానానికి వెళ్ళేప్పుడు తువ్వాలు తీసుకుపోరు - తాగటానికి నీళ్లను కూడా తెచ్చుకోరు - అమ్మా నీళ్లు అని కేకేస్తారు - చిన్న చిన్న అవసరాలకు కూడా అమ్మా అంటూ ఇల్లు ఎగిరిపోయేలా అరుస్తారు - కనీసం తమ పుస్తకాలు కూడా సరిగ్గా సర్దుకోరు - టీపాయ్ మీద కొన్ని, కిటికీల్లో కొన్ని, టీవీ నెత్తిమీద కొన్నీ, ఎక్కడ పడితే అక్కడ ప్రత్యక్షమౌతుంటాయి, వాళ్ల పుస్తకాలూ, నోట్సులూ. - ఇక దిన పత్రికయితే ఒకొక్కరో ముక్క చదువుతారు ఎక్కడ చదివేసింది అక్కడే వదిలేస్తారు. - ఇక పెన్నులూ పెన్సిళ్లయితే తల ఒక చోటా, తొండం ఒక చోటా ఉంటాయి. అమ్మా నా పెన్ను అమ్మా నా నోట్సు అంటూ కాలేజీకి వెళ్లేముందు పెను కేకలు వేస్తారు - ఆ తల్లి వీళ్ల అరుపులు భరించలేక వంటింట్లోంచి పరుగెత్తుకొస్తుంది. "ఎన్నిసార్లు చెప్పాలిరా మీకు! మీ పెన్నులూ, పుస్తకాలూ ఒకచోట జాగ్రత్తగా పెట్టు కోమని, చెరో అల్మారా వుంది గదా! మీ పుస్తకాలు తప్ప ఎక్కడున్న చెత్తా అందులో పేరుకుపోయి వుంటుంది" అని నెత్తీనోరూ బాదుకుంటుంది ఆ ఇల్లాలు! ఇక తిండి దగ్గరయితే ఒక రోజు చేసిన టిఫిన్ మరో రోజు చేస్తే అలుగుతారు. కూరలు మార్చకపోతే ముఖాలు మాడ్చుకుంటారు.

ఇక ఆ మొగుడు అనే సత్యమూర్తి కళ్లమీద అద్దాలుంచుకొని నా అద్దాలెక్కడ అని ఇల్లంతా వెదుకుతాడు. అతను ఏదైనా రాయాలనుకున్నప్పుడు వెంటనే పెన్ను కళ్లముందు ప్రత్యక్షం కావాలి - కాని ఆ పెన్నులెప్పుడూ అతనికి అదృశ్యమే! ఎన్ని పెన్నులున్నా ఆ పిల్లలు వాటిని ఎప్పటికప్పుడు మాయం చేసేస్తుంటారు. పెన్ను కనిపించక పోతే మహా విసుగూ, చికాకూ అతనికి. చిన్న ఉపన్యాసానికి పూనుకుంటాడు వెంటనే. ఆ ఉపన్యాసానికి చివరకు బలయ్యేది ఆ ఇంటి ఇల్లాలే! ఇక అతను తినేది నాలుగు ముద్దలే అయినా, ఆ నాలుగు ముద్దలూ ప్రత్యేక శ్రద్ధతో తయారు చెయ్యాలి ఆ ఇల్లాలు! కొంచెం కారం ఎక్కువ కాకూడదు! ఎక్కువ నూనె పడకూడదు. పెరుగు పులుపు ఉండకూడదు - కూరల్లో మసాలాలు వాడకూడదు అంతా చప్పిడి తిండి! ఈ తిండి పిల్లలకు సరిపడదు. అందువల్ల భర్తకు వేరే కూరలు,

పిల్లలకు వేరే కూరలూ! అన్నీ కూడా ఏడున్నర, ఎనిమిదీ మధ్యలో తయారు కావాలి! ఒక చిన్న సైజు అష్టావధానం జరుగుతుంది ప్రతి రోజూ ఉదయం ఆ ఇంట్లో!

ఈ కష్టాలు చాలక, మంచి పనివేళలో సరిగ్గా కొళాయిలో నీళ్లు వస్తాయి – అవీ ఊరించి ఊరించి ఏగంటో, రెండు గంటలో వస్తాయి – ఆ నీళ్లు ఆ టైమ్‌లో పట్టి తీరాలి – ఇటు పొయ్యిమీద వ్యవహారం పర్యవేక్షిస్తూనే బిందెలు నింపాలి – పిల్లలు ఏ రెండు మూడు బిందెలో నింపి వేం చదువుకోవాలి అని సాకు చెప్పి జారు కుంటారు. ఆ సత్యమూర్తి 'నీళ్లొస్తున్నాయ్' అరచి చెప్పేంత సాయం మాత్రం చేస్తాడు – అతడు తనపని తాను టైమ్‌కు చేసుకుంటే ఊరికి ఉపకారం చేసినంత లెక్క! ఎనిమిదిన్నరకల్లా ఆ ఇంట్లో వాన వెలిసిన నిశ్శబ్దం ఏర్పడుతుంది. "ఒక్కరూ ఒక్క పనిలో నాకు సాయపడరు. కనీసం మీ పనులు కూడా మీరు చేసుకోరు – అవి కూడా నేనే చెప్పి పెట్టాలి! ఏం సంసారమో" అని అప్పుడప్పుడు తగవు వేసుకుంటుంది ఆ ఇల్లాలు.

ఆ మాటను చమత్కారంగా కొట్టి పారవేస్తాడు ఆ భర్త. "నీ పనంతా ఉదయం తొమ్మిది దాకానే కదా! నేను రోజూ 40 కిలోమీటర్లు బస్సులో ప్రయాణం చేయాలి! నాలుగు కిలోమీటర్లు నడవాలి. స్కూల్లో కనీసం మూడు గంటలు పాఠాలు చెప్పాలి. రాత్రిళ్లు ఆ పాఠాలు కొంతైనా ప్రిపేరు కావాలి. నాది మాత్రం పని కాదా" అని సరదాగా ఆమె మాటను పూచికపుల్లలా తీసిపారేస్తాడు సత్యమూర్తి.

"మేమేం చేస్తామమ్మా– మేమూ తొమ్మిదిన్నరకల్లా ఇల్లు వదలాలి కదా! మా చదువులే మాకు భారంగా ఉన్నాయి – నీకు సాయం అంటూ కూచుంటే మా బతుకులేం కావాలి" అని లా పాయింటు తీస్తారు ఆ పిల్లలు–

'నిజమేనేమో' అనుకొని నిట్టూరుస్తుంది ఆ ఇల్లాలు – కాని తొమ్మిది తర్వాత అంతా తీరికేగదా అన్న భర్తమాట ఆమెకు చాలా కోపాన్నీ, దిగులునూ కలిగిస్తుంది.

అసలు పనంతా తొమ్మిది గంటల తర్వాతనే ఆమెకు!

పిల్లలూ, భర్త ఇల్లు విడిచి తర్వాత వంటిల్లంతా సర్దుకోవాలి– నానా కంగాళీగా వున్న ఇల్లునంతా మరోసారి వూడ్చాలి – పేపర్లూ, పుస్తకాలూ ఎక్కడివక్కడ తీసిపెట్టాలి – అంటన్నీ తోమి శుభ్రపరచు కోవాలి – పిల్లలూ, భర్తా, విడిచేసిన బట్టలన్నిటిని ఏ రోజుకారోజు ఉతికి ఆరేయాలి. ఇంతా అయిన తర్వాత తాను స్నానంచేసి యింత ఎంగిలి పడేసరికి 12 దాటుతుంది. మళ్ళీ ఒంటిగంట కావస్తుండగా కాలేజీ నుండి ఆవురావురుమంటూ వస్తారు పిల్లలు – వాళ్ల భోజనాలు ముగించి కాలేజీకి వెళ్లేసరికి రెండవుతుంది. అప్పటికి వళ్లంతా అలసి పోతుంది. కనీసం దినపత్రిక చదవటానికైనా తగిన విశ్రాంతి దొరకదు – తాను చదివిన పియుసి చదువు చట్టుబండల్లో కలిసిపోతున్నదే



అన్న బాధ ఒక్కటి మిగులుతుంది ఆమెకు.

ఆ రోజు పిల్లలూ, భర్తా, ఇల్లు విడిచిన తర్వాత తొమ్మిదిన్నర దాటుతూండగా, గేటు అలికిడి అయిన శబ్దం వినిపించి, హాల్లో చెత్త వూడుస్తున్న సరోజ అటుగా చూసింది. గేటు దగ్గర నిల్చున్న మనిషిని చూడగానే పోల్చుకొని ఆదరాబాదరాల గేటు దగ్గరకు వచ్చి, "నువ్వా ప్రమీలా! ఎప్పుడొచ్చావు? ఎక్కడి నుండి వచ్చావు? ఎన్నాళ్లకు కన్పించావు" అంటూ ఆశ్చర్యంతోనూ ఆనందంతోనూ ప్రశ్నల వర్షం కురిపించింది!

"ముందు నన్ను ఇంట్లోకి రానివ్వవే" అంటూ గేటు తోసుకుని వచ్చి సరోజ భుజం మీద ఆప్యాయంగా చేతులు వేసి వెంట నడిచింది.

వాళ్లిద్దరూ చిన్ననాటి స్నేహితులు. ఒకే హైస్కూల్లో ఆరేళ్లూ, కాలేజీలో ఒక సంవత్సరమూ కలిసి చదువుకున్నారు. పెళ్లిళ్లు కాగానే విడి పోయారు. ప్రమీల భర్త కర్నూలులో లెక్చరర్. అక్కడికి ఆమె చేరుకున్న తర్వాత ఆ పాతికేళ్లలో నాలుగయిదు సార్లు మాత్రమే కలుసుకున్నారు. అడపాదడపా ఉత్తరాలు రాసుకొనే వాళ్లుగాని ఈ మధ్యకాలంలో అది కూడా లేదు–


"ఈ వూళ్లో టిటిడి కళ్యాణ మండపంలో ఒక బంధువుల పెళ్లి వుంటే నేనూ మా ఆయనా రాత్రి వచ్చాము – ఉదయం పెళ్లయి పోయింది. నిన్ను కలుసుకుందామని నీ పాత అడ్రసుకు వెళ్తే, ఇక్కడికి మారారని పక్కింటి వాళ్లు చెప్పారు. వెదుక్కుంటూ ఇలా వచ్చాను." అంటూ హాల్లో కుర్చీలో కూచుంటూ హాలంతా పరకాయించి చూసింది ప్రమీల – అప్పుడు ఆ హాలు హాలులా లేదు – తిని పారవేసిన ఎంగిలి విస్తరాకులా ఉంది. సరోజ కూడా అంతకంటే మెరుగ్గా ఏమీ లేదు – మోకాళ్ల దాకా ఎగకట్టిన చీరా, చిందరవందరగా వున్న వెంట్రుకలూ.

"ఏమిటే! పది గంటలు కావస్తున్నా యింకా ఏబ్రాసిలా వున్నావ్! ఈ హాలేమిటి ఇలా వుంది? ఆ మంచాలూ, పరుపులూ, దిళ్లూ చూడు. అంతా అడ్డదిడ్డంగా వుందే సంసారం– అంటూ చిరుకోపాన్ని ప్రదర్శిం చింది ప్రమీల.

సరోజ ఆ విమర్శను చిరునవ్వుతో స్వీకరిస్తూ "ఈ కాపురం నువ్వు చేసినా ఇలాగే ఏడుస్తావ్! నువ్వొచ్చే ముందే శ్రీవారూ, పుత్రరత్నాలూ కొంపవదిలారు– వాళ్లకు వండి వార్చేసరికి యిలా తయారయ్యాను" అంటూ సంసారం నిర్వాకాన్నంతా అరగంటసేపు సోదె చెప్పినట్టుగా ప్రమీల ముందు పరచింది.

"ఆయన్ను స్కూలుకూ, పిల్లల్ని కాలేజీకి తొమ్మిదిలోగా తయారు చేసి పంపాలి – అందరికి అన్నాలూ, టిఫిన్లూ కూరలూ, చారులూ చేసే సరికి ఉన్న సమయమంతా దానికే చాలటం లేదు– వారంతా వెళ్తేగాని ఈ ఇల్లు సర్దటం కూడదరు" అంటూ చెప్పుకొచ్చింది సరోజ.

ప్రమీల అంతా విని "అయితే పనంతా నువ్వొక్కదానివే చేస్తూంటే




## ఎస్ఎస్సి - 2017 మోడల్ టెస్ట్ పేపర్లు

యుటియఫ్ అకడమిక్ విభాగం ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులచే రూపొందించబడిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు (తెలుగు & ఇంగ్లీషు మీడియం) నిత్యనూతనంగా రూపొందుతూ గత రెండు దశాబ్దాలుగా విజయవంతంగా ప్రచురించబడుతున్నాయి.

విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు విశేషంగా చూర గొంటున్నాయి. అన్ని సబ్జెక్టులకు మూడు ప్రశ్నాపత్రాలు మరియు జవాబులతో పాటు అదనపు సమాచారం పొందుపరచబడినవి.

నూతన సిసిఇ పద్ధతిలో తయారు చేయబడ్డాయి. కావలసిన వారు స్థానిక యుటియఫ్ కార్యాలయాలు లేదా కార్యకర్తల ద్వారా పొందవచ్చు.

వెల రూ.50/-

**ఐక్య ఉపాధ్యాయ ప్రచురణలు**

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-02


వాళ్లేం చేస్తారే! ఇల్లు వాళ్లు సర్దొచ్చుగదా" అంది.

"ఆయనే వుంటే మంగలాడితో ఏం పని అన్నట్లు - ఆ మాత్రం మనుషులా వీళ్లు - ఒక్క చిన్నపని చెయ్యరు - చిన్న సాయం చెయ్యరు - నడ్డి విరుగుతోందనుకో ఈ చాకిరీతో" అంటూ నిట్టూర్చింది సరోజ.

మాట్లాడుతూనే ఇల్లంతా శుభ్రం చేసిందామె! ప్రమీలకు ఓ చక్కని కాఫీ చేసియిచ్చి, తానూ స్నాం చేసి వచ్చి ఎదురుగా కూచుంది.

"చూడు సరోజా! ఇలాల అయితే నువ్విక ఓ పదేళ్లలో చచ్చిపోతావ్! సంసారం అన్నది ఒక్క ఆడదానికే కాదు! ఇంట్లో ఉన్న అందరిదీ సంసారం! ఇందుకోసం అందరూ చాతనైన పనులుచేసి చక్కదిద్దు కోవాలి! మా ఇంట్లో అయితే పిల్లలందరూ శుభ్రంగా ఇంటి పనులన్నీ చేసేస్తారు. ఇంటి పనికి ఆడా మగా తేడా చూడటం ఏ మాత్రం సంస్కారం కాదిప్పుడు. మా అబ్బాయి చెత్తవూడుస్తాడు బట్టలు పిండే స్తాడు - ఎవరి అన్నం వాళ్లు వడ్డించుకొని తిని కంచాలు కడిగేస్తారు. నీళ్లు తెచ్చి పోస్తారు. వంట పనుల్లో మా ఆయన కూడా నాకు సహకరిస్తాడు" ప్రమీల చెబుతూంటే నోరు తెరిచి వింటోంది సరోజ.

"మగవాళ్లను సగం సోమరులుగా మనమే తయారు చేస్తాం సరోజా! పాతకాలపు ఫ్యూడల్ భావజాలంతో పురుషాధిక్యతను మనమే ఎగదోస్తాం! ఎవరి పనులు వాళ్లే చేసుకొనేలా మనమే తయారు చేయాలి. ఆ మాత్రం జ్ఞానం మనమే అందివ్వాలి" కర్తవ్య బోధ చేస్తు న్నట్టుగా చెబుతోంది ప్రమీల!

"ఈ మాట వాళ్లతో చెప్పు! మాకేం పనుల్లేవా అని మీదికి వస్తారు - మా ఆయనైతే గంటసేపు ఉపన్యాసం ఇస్తాడు - తన ప్రయాణపు కష్టాలే అరగంట ఏకరువు పెడతాడు - స్కూల్లో చదువు చెప్పటం గురించి మేరుపర్వతం మోసినంత హంగామాగా వర్ణిస్తాడు! కొడుకులు వాళ్ల నాన్న నోటి నుంచీ ఊడిపడ్డవాళ్లే కదా! ఆవు చేలో మేస్తుంటే దూడలు గట్టున మేస్తాయా అన్న సామెత వీళ్ల కోసమే పుట్టినట్టుంది" అంటూ అంగలార్చింది సరోజ!

" మీ ఆయన చెప్పే మాటలన్నీ దొంగ మాటలే సరోజా! బస్సులో వెళ్లి వచ్చి, స్కూల్లో చదువులు చెప్పిరావటం, ఆదేమన్నా నెత్తిమీద బండలు మోయటమా! ఇంటి పనంతా ఆడవాళ్ల నెత్తిమీద వేయటానికి మగవాళ్లకిదో టెక్నిక్కు! ఒక రోజంతా నువ్వు చేసే పనుల్ని మీ ఆయన్ను చెయ్యమను. ఏ పని కష్టమో తెలిసి వస్తుంది. అసలు మన కష్టానికి విలువ గడితే వీళ్లకొచ్చే జీతాలకు రెట్టింపు మనకివ్వాల్సి వుంటుంది. ఇంటి పన్నులన్నీ చేయటం మనం చిన్నప్పట్నుంచీ పిల్లలకు అలవాటు చేయాలి! ఆడవాళ్లే ఇంటి పనులు చేయాలనే పాత భావజాలాన్ని పిల్లల మెదళ్లలో మనమే తుడిచెయ్యాలి! లేకపోతే ఈ పిల్లలు రేపు పెళ్లిళ్లు చేసుకున్న తర్వాత పెళ్లాన్ని కాల్చుకుతింటారు! ఇప్పట్నుంచీ నువ్వు నీ సంసారం గెటప్ అంతా మార్చెయ్ సరోజా! ఇంట్లో అందరికీ పనులు అప్పచెప్పు! అవి చెయ్యకుంటే నువ్వు వంట చెయ్యటం మానెయ్! సహాయ నిరాకరణం చెయ్యి! నెమ్మదిగా బోధపరచు - ఈ రోజంతా నేనిక్కడే ఉంటాను - మీ ఆయనతోనూ, పిల్లలతోనే మాట్లా డుతాను - నువ్వు మాత్రం లొంగుబాటు కనబరచవద్దు! సంస్కార వంతంగా సంసారాన్ని తీర్చిదిద్దుకో" అంటూ ప్రమీల విడమరచి చెబుతూంటే, నూతనోత్సాహంతో, కొత్త వెలుగుతో లేచి నిలబడి ప్రమీల చేతుల్లో చేతులు కలిపింది సరోజ. ☯

(నీకు నాకు మధ్య నిశీధి కథల పుస్తకం నుండి ఎంపిక చేసిన కథ)

# పోరాట ఫలితమే మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు
# 10వ పీఆర్‌సి అమలు



ఎన్.బోసుబాబు
APMSTF ప్రధానకార్యదర్శి




మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 10వ పీఆర్‌సి అమలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఓ నం.126; తేది.30.12.2016న ఉత్తర్వులు విడుదల చేసింది. పీఆర్‌సి అమలుకై ఏపిఎంఎస్‌టిఎఫ్ చేసిన పోరాటాలకు అండగా నిలిచిన యుటియఫ్ నాయకత్వానికి, ఏపి జెఏసికి, పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల పక్షాన ధన్యావాదాలు.

2015 ఏప్రిల్ నెలలో ప్రభుత్వ ఉద్యోగులకు 43% ఫిట్‌మెంట్‌తో 10వ పీఆర్‌సీని అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. మే నెలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలసి పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సంధ్యారాణిని కలిసి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు కూడా పీఆర్‌సీ అమలు చేయాలని కోరటం జరిగింది. కమీషనర్ పీఆర్‌సీ ఫైలును తయారుచేసి ఆర్థికశాఖకు పంపిన తర్వాత పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకులతో ఏపిఎంఎస్‌టిఎఫ్ ఆర్థిక శాఖ కార్యదర్శి హేమా మునివెంకటప్పను కలిసి పీఆర్‌సీ అమలు చేయాలని కోరటం జరిగింది. తర్వాత అనేక పర్యాయాలు అధికారులను, మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆర్థికశాఖమంత్రి యనమల రామకృష్ణను ఏపిజెఏసి, యుటియఫ్, పిడిఎఫ్‌లు కలిసి పీఆర్‌సికై ప్రాతినిధ్యాలు చేయటం జరిగింది.

ఏప్రిల్ నెలలో ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశమై పిఆర్‌సి ఇతర సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 28వ తేదీన విజయవాడలో ధర్నా చేయాలని నిర్ణయించటం జరిగింది. ఏప్రిల్ 28న ఏపిఎంఎస్ టిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ లోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి మహాప్రదర్శన గా బయలుదేరి అలంకార్ థియేటర్ ఎదుట ధర్నాచౌక్ వద్ద జరిగిన ధర్నాలో ఎండను సైతం లెక్కచేయక అన్ని జిల్లాల నుండి దాదాపు 700మంది ఉపాధ్యాయులు పాల్గొనటం జరిగింది. ఈ ధర్నా శిబిరాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ ప్రారంభిస్తూ పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేయటం జరిగింది. ధర్నాకు సంఘీభావంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బి.నాగేశ్వర రావు, రాము సూర్యారావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హాజరయి మద్దతు తెలియజేయటం జరిగింది.

2016 జూన్ నెలలో ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశమై దశలవారీగా ఉద్యమాలకు కార్యాచరణ ప్రకటించటం జరిగింది. అందులో భాగంగా జులై నెలలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2000 మంది ఉపాధ్యాయులు కమీషనర్, విద్యాశాఖ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల శాఖమంత్రి, ముఖ్యమంత్రికి పీఆర్‌సి అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని పోస్టు కార్డులు పంపటం జరిగింది. ఆగస్టు నెలలో అధికారులకు, మంత్రుల కు రాష్ట్రంలోని 163 పాఠశాలల నుండి పీఆర్‌సి అమలు చేయాలని మెయిల్ క్యాంపెయిన్ చేయటం జరిగింది.

2016 సెప్టెంబర్ 16న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ లోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి భారీ ర్యాలీగా బయలుదేరీ అలంకార్ థియేటర్ ఎదురుగా ఉన్న ధర్నా చౌక్‌లో మోడల్ స్కూల్స్ ఉపాధ్యా యులకు పీఆర్‌సి అమలు చేయాలని ఏపిఎంఎస్‌టిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మురళీమోహన్, ఎన్.బోసుబాబు, ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్, హైమావతి, కార్యదర్శులు జె.రాముడు, హరిత, వివి రమణయ్యలు 30 గంటల పాటు నిరాహార దీక్ష చేయటం జరిగింది. ఈ దీక్షా శిబిరాన్ని జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వర రావు ప్రారంభించి మోడల్ స్కూల్







ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. దీక్షకు సంఘీభావంగా మొదటి రోజు పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు, యటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, అన్ని జిల్లాల నుండి 650మంది ఉపాధ్యాయు లు పాల్గొన్నారు. రెండవరోజు దీక్షలకు మద్దతుగా పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని, సర్వీస్‌రూల్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ రోజు అన్ని జిల్లాల నుండి దాదాపు 600మంది ఉపాధ్యాయులు దీక్షలకు మద్దతుగా పాల్గొన్నారు. 30 గంటల అనంతరం యుటియఫ్ ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు.

డిసెంబర్ 1వ తేదీన పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం తోపాటు ఏపిఎంఎస్‌టిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌కల్లం, స్పెషల్ సెక్రటరీ హేమాముని వెంకటప్పలతో పీఆర్‌సి అమలుపై చర్చించటం జరిగింది. తర్వాత ఆర్థికశాఖ ఉపకార్యదర్శి నాగమల్లేశ్వరరావు కలిసి బడ్జెట్ కేటాయింపులు, ప్రతిపాదిత స్కేలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించటం జరిగింది. అనంతరం పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ఆధిత్యానాథ్ దాస్‌ని కలిసి పిఆర్‌సి జిఓ 20 రోజులలో విడుదలయ్యే విధంగా స్పష్టమైన హామీని పొందటం జరిగింది.

డిసెంబర్ 5వ తేదీన యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతో పాటుగా ఏపిఎంఎస్‌టిఎఫ్ ప్రతినిధులు కమీషనర్‌ను కలిసి పీఆర్‌సీ అమలుపై చర్చించటం జరిగింది.

డిసెంబర్ 26వ తేదీన పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావులతోపాటు ఏపిఎంఎస్‌టిఎఫ్ ప్రతినిదులు మరొకసారి పాఠశాల విద్యా ముఖ్యకార్యదర్శి ఆధిత్యానాథ్‌దాస్, ఆర్థిక శాఖ అధికారులను కలిసి పీఆర్‌సీ జిఓ విడుదల కోసం సంప్రదింపులు చేయటం జరిగింది.

డిసెంబర్ 30వ తేదీన యుటియఫ్ నాయకులతోపాటు ఏపిఎంఎస్‌టిఎఫ్ ప్రతినిధులు పాఠశాల విద్యా ఉపకార్యదర్శి హన్స్ డేవిడ్ రాజును కలిసి పీఆర్‌సి జిఓ విడుదల చేయించేవరకు అవిశ్రాంతంగా ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేయటం జరిగింది. ఎట్టకేలకు డిసెంబర్ 30న మోడల్ స్కూల్సు ఉపాధ్యాయులకు పిఆర్‌సి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. 164 కోట్లు బడ్జెట్ మంజూరుకు ముఖ్యమంత్రి ఆమోదం ఫైలు పంపారు.

ఇదే పోరాట స్ఫూర్తితో రాబోయే రోజులలో సర్వీస్‌రూల్సు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీమ్, కారుణ్యనియామకాలు వంటి సమస్యలను పరిష్కరించుకోవటంలో యుటియఫ్ నాయకులతో, పిడిఎఫ్ ఎమ్మెల్సీల తో సమన్వయంగా ఏపిఎంఎస్‌టిఎఫ్ పనిచేసేలా కార్యాచరణ రూపొం దిస్తుంది.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశాన్నైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ" లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబరు పంపండి.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**రచనలు పంపవలసిన చిరునామా :**

**చీఫ్ ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ,** 27-31-11, గవర్నుపేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

మెయిల్ : *ikyopadhyaya1975@gmail.com*

### ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| **విడి పత్రిక** | - | ` 15.00 |
| **సంవత్సరం చందా** | - | ` 150.00 |
| **అర్థ దశాబ్ది (5 సం॥లు)** | - | ` 650.00 |
| **దశాబ్ది చందా (10 సం॥లు)** | - | ` 1250.00 |

### ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| **4వ కవర్ పేజీ (కలర్)** | - | ` 30,000 |
| **2వ కవర్ పేజీ (కలర్)** | - | ` 20,000 |
| **3వ కవర్ పేజీ (కలర్)** | - | ` 20,000 |
| **లోపలి పేజీ (బ్లాక్ & వైట్)** | - | ` 10,000 |
| **లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్** | - | ` 11,000 |

# పాఠశాల విద్యలో డిటెన్షన్ విధానమా!

విద్య అత్యంత కీలకమైనది. వ్యక్తి వికాసానికి మంచి పునాదిని నిర్మించడంలో ఎలిమెంటరీ విద్య (1వ తరగతి నుండి ఎనిమిదవ తరగతి) ప్రధాన భూమిక పోషిస్తుంది. ప్రమాణాలు పడిపోతున్నాయనే పేరుతో నాన్ డిటెన్షన్ పద్ధతి స్థానంలో డిటెన్షన్ (అదే తరగతిలో మళ్లీ కొనసాగించడం లేదా బడి) అనే పాత పద్ధతిని పునరుద్ధరిం చేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ రంగం సిద్ధం చేస్తుంది. అసలు దీని పూర్వపరాలు ఏమిటి? ప్రమాణాలు పడిపోవడాని కి మూల కారణాలు ఏవి? పాఠశాల విద్య పట్ల ప్రభుత్వం అను సరిస్తున్న విధానాలు ఎలా ఉన్నాయి? పబ్లిక్ విద్యను దెబ్బతీసే విధానాలు ఎవరికోసం? తదితర విషయాలు చర్చించేందుకే ఈ వ్యాసం.



**డి. వీరాంజనేయులు**
**ఒంగోలు**

రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు చట్టం 2009 ప్రాథమిక విద్యారంగం చరిత్రలో మైలురాయి వంటిది. బాలల ఉచిత నిర్భంద విద్యాహక్కు చట్టం ద్వారా ఎటువంటి అసమానతలకు తావులేకుండా ఏ విధమైన అవరోధాలు రాకుండా 6-14 సం॥ మధ్య వయసున్న బాలబాలికందరికి బడిలో చేరి ఉచితంగా విద్య పొందే అవకాశాన్ని చట్ట బద్ధమైన హక్కుగా అందించినది. చట్టంలోని 4వ అధ్యాయం సెక్షన్ 16 ప్రకారం బడిలో ప్రవేశం పొందిన బాల బాలికలకు ఎలిమెంటరీ విద్య (1 నుండి 8వ తరగతి) పూర్తయ్యే వరకు అదే తరగతిలో కొనసాగించడం బడినుండి తీసివేయడం నిషేధం అని పేర్కొన బడినది.

దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఎలిమెంటరీ స్థాయిలో విద్యార్థులకు సామర్థ్యాలు, ప్రమాణాల స్థాయిని నిర్ధారించుటకు Annual Status of Education report (ASER) మరియు National Achievement Survey (NAS) సంస్థ వివిధ పద్ధతులలో విద్యారంగంలో సర్వేలు నిర్వహిస్తుం టాయి. ఈ సర్వేల ప్రకారం అంటూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులలో ఐదవ వంతుమందికి ఆయా తరగతులకు కావలసిన కనీస అభ్యసన స్థాయిలు, ప్రమాణాలు లేకుండానే పై తరగతులకు పంపుతున్నందువలన కనీస సామర్థ్యాలు కొరవడి బావిభారత పౌరులు, జీవన పోరాటంలో చతికల పడుచున్నారని తేల్చారు. కావున ప్రాథమిక దశలోనే అందుకు విరుగుడు చర్యలను చేపట్టాలని దానికి డిటెన్షన్ (Pass & Fail) విధానమే సరైనదని జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా జెఎస్ఆర్ సుబ్రహ్మణ్యయన్ కమిటీ బలంగా సిఫారసులు చేసింది. సిఫారసుల ప్రకారం నాన్-డిటెన్షన్ విధానం 5వ తరగతి వరకు పరిమితం చేస్తూ 6,7,8,9 తరగతులకు డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని నివేదించింది. దీనికి కేంద్రమానవ వనరుల మంత్రిత్వ శాఖ ఏకీభవించింది. పనిలో పనిగా న్యాయశాఖ కూడా డిటెన్షన్ విధానానికి ఆమోద ముద్రవేసింది. ఇక విద్యాహక్కు చట్టం - 2009 సెక్షన్-16 సవరణకి రంగం సిద్ధం చేసుకుంటుంది.

### విద్యా లక్ష్యాన్ని తూట్లు పొడిచేదే డిటెన్షన్ విధానం

బాలలు పరీక్షల్లో ఫెల్యూరు కన్న ప్రధానంగా ఒకే తరగతిలో రిపిటింగ్ కావడం నూన్యతా భావంగా భావించి విద్యార్థి పాఠశాలకు దూరమవుతారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య బాగా తగ్గిపోతుంది. ముఖ్యంగా బడుగు, బలహీన, మైనార్టీ మరియు బాలికలు డిటెన్షన్ విధానం వల్ల తీవ్రంగా నష్టపోయి చివరికి డ్రాపౌట్స్‌గా మిగిలిపోతారు. డిటెన్షన్ విధానం సహజసిద్ధమైన బాలల హక్కులను హరిస్తుంది. స్వేచ్ఛయుత వాతావరణాన్ని భంగపరుస్తుంది. చదువంటే పోటీ వత్తిడి పరీక్షలుంటే భయం భారం, ఆందోళన తదితర ప్రతికూల బావోద్వేగాలతో బాలలు మానసిక క్షోభకు గురవుతారు. సంపూర్ణ మరియు పరిపూరర్ణ వికాసానికి అడ్డుగోడ ఉంటుంది. బట్టిపట్టే విధానం ముందుకొస్తుంది. సృజన కొరవడుతుంది.

పరీక్షలే ధ్యేయంగా మార్కులే లక్ష్యంగా, పరీక్షలకు సంసిద్ధం చేస్తున్న కర్మాగారాలుగా పాఠశాలలు తయారయ్యే పరిస్థితి ఏర్పడు తుంది. పాఠశాలలకుండే సామాజిక సంస్థ అనే సహజలక్షణాన్ని కోల్పోతుంది. డిటెన్షన్ విధానంలో "పాస్ గ్యారెంటీ" స్కీములతో విద్య పూర్తిగా వ్యాపారీకరణగా మారే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే పరీక్షలలో పేపర్ లీకేజీలు, మాస్ కాపీయింగ్, అవినీతి తదితర అక్రమాల నిలయాలుగా మారతాయని గత కాలంలో వర్ధమాన కాలంలోను అనేక చేదు అనుభవాలు ఉండనే ఉన్నాయి. ఇన్ని దుష్ఫలితాలున్న డిటెన్షన్ విధానం విద్యారంగానికి, సమాజానికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు.

### నాన్ డిటెన్షన్ విధానం

దేశ వ్యాప్తంగా అమలులో ఉన్న విధానం 1 నుండి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా అదే తరగతిలో నిలుపుదల లేకుండా పై తరగతికి ప్రమోట్ చేసే అవకాశం కల్గిన విధానం నాన్ డిటెన్షన్ విధానం.

2010 నుండి బాలల సామర్థ్యాలను, ప్రమాణాలను అసెస్ చేసేందుకు నిరంతర సమగ్ర మూల్యాంకనం సిసిఇ అమలులోకి వచ్చినది. జాతీయ విద్యా ప్రణాళికా చట్టం 2005, విద్యాహక్కు చట్టం 2009, రాష్ట్ర విద్యా ప్రణాళికా పత్రం 2011 ద్వార సమగ్ర మూల్యాంకన విధానం అమలులోకి వచ్చినది. భారం లేని విద్యను అందించాలి. పిల్లల చదువు బట్టీ విధానాలకు పరిమితం కాకుండా అర్థవంతంగా ఉండాలి. నేర్చుకునే జ్ఞానాన్ని నిత్య జీవితంలో వినియో గించాలి. నేర్చుకోవడం అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకూడదని, ఆందోళన, పోటీతత్వం అధిగమించేలా పరీక్షా విధానం

ఉండాలి. తదితర విద్యా ప్రమాణాలు ఇందులో నిర్దేశించబడినాయి. మన రాష్ట్రంలో కూడా సిసిఇ విధానాన్ని 2011 నుండి అమలు పరుస్తున్నారు.

ప్రస్తుత విధానంలో బోధనానంతరం పిల్లల్లో ఆణిచిన సామర్థ్యాలు ఏ మేరకు నెరవేరాయో, బోధన ఎంతవరకు సఫలీకృతం అయినాయో తెలుసుకోవడానికి మరియు రెమిడియెల్ టీచింగ్‌కు దోహదపడి బాలబాలికలను సంవత్సరం పొడవునా సమగ్రంగా మూల్యాంకనం చేసే విధానం అమలులో ఉంది. ఈ విధానంలో అదే తరగతిలో విద్యార్థిని నిలుపుదలకు అవకాశం లేదు. పరిపూర్ణ వికాసంతో ఉత్సాహంగా అభ్యసన క్రమంలో విద్యార్థి చురుగ్గా పాల్గొంటారు. సిసిఇ విధానం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది.

**సిసిఇ విధానాన్ని పటిష్టంగా అమలు జరపాలి**

ఈ విధానం అమలుకు క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. తరగతిలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20 ఉండాలి. సిసిఇ విధానంపై ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణ కరువైనది ఫలితంగా ఉపాధ్యాయులు వత్తిడికి గురవుతున్నారు. విద్యేతర బాధ్యతలు లేకుండా చూడాలి. తరచూ సమావేశాలు, సర్వేలు, ఫారాలు నింపడం కంప్యూటర్‌లో డేటా అప్‌డేట్ చేయడం వంటి భారాన్ని తగ్గించాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి, ఉపాధ్యాయ నియామకాలు ప్రతి సంవత్సరం చేపట్టాలి. అంతేతప్ప తిరిగి పాఠశాల విద్యలో డిటెన్షన్ విధానం తిరిగి ప్రవేశ పెట్టడం సరికాదు.

ఉపాధ్యాయులు కూడ ఒకవైపు హక్కులు నిలుపుకుంటూనే మరోవైపు వృత్తియెడల అంకితభావంతో పనిచేస్తూ, తమ బాధ్యతలను సమర్ధవంతంగానే నిర్వహించాలి. ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి భుజస్కందాలపై వుందని గుర్తించాలి.

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. ఇందుకోసం **"పాఠకుల అభిప్రాయాలు"** శీర్షికకు మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా ...."ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

# మన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

-కుప్పిలి కామేశ్వరరావు, శ్రీకాకుళం

అమ్మా!! మన మొట్టమొదటి
మహిళా ఉపాధ్యాయరాలే
సావిత్రిబాయిపూలే, సావిత్రిబాయి పూలే ॥అమ్మా॥
మహారాష్ట్ర సతారం జిల్లా నయాగావ్‌లో
పద్దెనిమిదొందల ముప్పది ఒకటి
జనవరి మూడున జన్మించిన తల్లి
మహిళా జాతి గౌరవాన్ని వసుధలోన నిలిపింది... ॥అమ్మా॥
చదువు రాని సావిత్రిబాయిని
జ్యోతిరావు పూలేతో చిన్న నాడే పెండ్లి జరిగెను
సంఘ సంస్కర్త జ్యోతిరావు
అన్నీ తానై చదువు నేర్పెను ॥అమ్మా॥
మానవ హక్కులు వుండాలని
గళం విప్పిన దంపతులిద్దరు
శుద్రజాతి బాలికల కొరకు
బడులను నడిపి చదువు నేర్పెను ॥అమ్మా॥
అగ్ర వర్ణాల దాడులు జరిపిన
అదరక బెదరక ముందుకురికెను
మంచి మార్గమున నడవండంటు
మరీ మరీ తెలియజేసెను ॥అమ్మా॥
అన్నమో! అని అలమటించే
అభాగ్య జీవులనాదరించెను
ప్లేగు వ్యాధి సోకినా వారిని
చేరదీసి సేవ చేసెను ॥అమ్మా॥
సత్య సోదక సమాజ సేవలో
అలసిసొలసిన సావిత్రిబాయి
పద్దెనిమిదొందల తొంబది ఏడున
అమర జ్యోతై వెలిగి నిలిచెను... ॥అమ్మా॥

# సావిత్రిబాయి పూలేకు వందనం...

-యం. విజయగౌరి, రాజమండ్రి, తూ॥గో॥

పల్లవి : వందనం ! వందనం! సావిత్రిబాయ్‌పూలేకు వందనం !
మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినికి వందనం !
చ॥ నిరక్షరాస్యురాలిగా - అత్తారింట్లో అడుగుపెట్టావు....
భర్తతోడునీడలో - చదువుల తల్లివైనావు....
ఆధిపత్యాలాలను - ఎదిరించి నిలిచావు
సామాజిక మార్పుకై - అహర్నిశలు కృషి చేసావు ... ॥వం॥
చ॥ బాలికలవిద్యకోసం - ఇంటింటికీ తిరిగావు
తొమ్మిది మంది బాలికలతో - బడికిపునాదులే వేశావు
శూద్రులకు దళితులకు - పాఠాలెన్నో నేర్పించావు
కులం, పితృస్వామ్యంపై - కలం యుద్ధం చేసావు ॥వం॥
చ॥ అనాథమహిళల కోసం - శరణాలయం ఏర్పరచావు
సత్యశోధక పేరుతో - మహిళా విభాగాన్ని స్థాపించావు....
కులాంతర, వితంతు - వివాహాలు జరిపించావు..
గొప్ప స్ఫూర్తిప్రదాయినిగా - చరితలోన నిలిచావు ॥వం॥

### హెల్త్‌కార్డ్సుపై స్టీరింగ్ కమిటీ సమావేశం

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్ఎస్)పై స్టీరింగ్ కమిటీ తొలి సమావేశం 2016 డిసెంబర్ 20న హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమావేశపు హాల్‌లో ఎస్‌పి టక్కర్ అధ్యక్షతన ఉ॥ 11 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరిగింది. గతంలో ఇహెచ్ఎస్ మేనేజిమెంట్ కమిటీ చర్చించి రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వ ఆమోదం కొరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమక్షంలో చర్చించడమైనది.

ఈ క్రింది ప్రతిపాదనలు ప్రభుత్వానికి ప్రతిపాదించాలని నిర్ణయించడమైనది. చర్చల మినిట్స్ వారం రోజుల్లో ముఖ్యమంత్రికి పంపిస్తామని ఎన్‌టిఆర్ వైద్య సేవ సిఇఓ ఎ.రవిశంకర్ తెలిపారు.

**ప్రభుత్వానికి స్టీరింగ్ కమిటీ ప్రతిపాదనలు :**

- రాష్ట్ర ప్రభుత్వ వేతన స్కేళ్ళు పొందుతున్న హెల్త్‌కార్డ్సు లేనివారికి హెల్త్‌కార్డ్స్ మంజూరు చేయాలి. (ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, గురుకులాలు, గ్రంథాలయ, ప్రభుత్వరంగ సంస్థలు)
  డిప్యూటేషన్‌పై వున్న ఉద్యోగులకు హెల్త్‌కార్డ్సు మంజూరు చేయాలి.
- 40 సం॥లు నిండిన వారికి మాస్టర్ చెకప్ సంవత్సరానికి ఒకసారి 31 ప్రొసిజర్స్‌తో హెల్త్‌కార్డ్స్‌కి అనుమతించాలి.
- ఉద్యోగి-స్పౌజ్, పెన్షనర్-స్పౌజ్‌లకు వయస్సుతో నిమిత్తం లేకుండా సర్వీస్‌లో ఒకసారి (పురుషులకు-31, మహిళలకు -33 ప్రొసిజర్స్) హెల్త్ చెకప్ చేయాలి.
- క్రానిక్ వ్యాధులకు నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో అన్నింటా వైద్యం అందించాలి.
- మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు ఇహెచ్ఎస్ రేట్లు వర్తింపచేయాలి.
- లివర్, కిడ్నీస్, గుండె మార్పిడి, జండత్వ తదితర వ్యాధులకు స్టీరింగ్ కమిటీ అనుమతితో వైద్యం చేయించి తదుపరి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి.
- డిఎంఇలో పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్స్ స్పెషల్ డ్రైవ్‌తో పరిష్కారం చేయాలి.
- ముఖ్యమంత్రి ఆమోదం తర్వాత మెడికల్ బిల్స్ ఎన్‌టిఆర్ వైద్యసేవా ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించాలి.
- అన్ని రకాల వ్యాధులకు హెల్త్‌కార్డ్సుపై వైద్యం అందించాలి. 6 గంటలలోగా ఫ్రీ ఆథరైజేషన్ ఇవ్వాలి.
- రెండు పెన్షనర్ సంఘాల నుండి ఇద్దరు ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నుండి ఒక మహిళకు మేనేజ్‌మెంట్ కమిటీలలోను, స్టీరింగ్ కమిటీలలోను ప్రాతినిధ్యం కల్పించాలి.
- స్టీరింగ్ కమిటీ సమావేశం ప్రతినెల మొదటి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించాలి.
- చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఆసుపత్రులను హెల్త్‌కార్డ్సు పరిధిలోకి తీసుకోవాలి. ఈలోగా ఆ ఆసుపత్రులలో మెడికల్ బిల్స్‌ను రీయింబర్స్ చేయాలి.

ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు పి.అశోక్‌బాబు (ఏపిఎన్‌జిఓ), ఐ.వెంకటేశ్వరరావు (ఏపియుటియఫ్), బొప్పరాజు వెంకటేశ్వర్లు (రెవెన్యూ), జోసఫ్ సుధీర్‌బాబు (ఎస్‌టియు), జి.హృదయరాజు (ఏపిటిఎఫ్), శ్రీనివాసరాజు (పిఆర్‌టియు), సోమేశ్వర రావు (పెన్షనర్), ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి (ఏపిఎన్‌జిఓ), కుళ్ళాయప్ప (4వ తరగతి) సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి ప్రేమ్ చంద్ (ప్రభుత్వ కార్యదర్శి, స్టేట్ రి-ఆర్గనైజేషన్), ఎన్‌టిఆర్ వైద్యసేవా సిఇఓ ఎ.రవిశంకర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

**ఐ.వెంకటేశ్వరరావు**
**యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

### ఎయిడెడ్ జీతాలపై బడ్జెట్ కంట్రోలు తొలగించాలి

ఎయిడెడ్ జీతాలపై బడ్జెట్ కంట్రోలు తొలగించాలని 2017 జనవరి 2న ఆర్థికశాఖ కార్యదర్శి ఎం.రవిచంద్రకు విజ్ఞప్తి చేశాము. అప్పటికప్పుడే డిటిఏ డైరెక్టర్, ఆర్థికశాఖ అధికారులకు ఫోన్‌చేసి వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించారు. ఎయిడెడ్ వారికి గత రెండు నెలల నుండి జీతాలు అందలేదని చెప్పాము. బడ్జెట్ వెంటనే విడుదల చేయాలని డిఎస్‌సి, డిటిఏలలో ప్రాతినిధ్యం చేయడమైనది. ఆ మేరకు జనవరి 5న బడ్జెట్ ఆర్డరు విడుదల చేశారు.

### మున్సిపల్ పాఠశాలల్లో ఎస్‌జిటి, పండిట్స్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి

మున్సిపల్ పాఠశాలల్లో ఎస్‌జిటి, పిఇటి, పండిట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయుటకు సిడిఎంఏ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశాము. ఆ మేరకు ప్రతిపాదనలు ఆర్థికశాఖకు త్వరలో పంపుతున్నట్లు తెలిపారు.

### ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు ఇప్పించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేశాము. దీనిపైనున్న కోర్టుకేసులు వెకేట్ చేయుటకు చర్యలు తీసుకొంటున్నామని, కోర్టు క్లియరెన్స్ వచ్చిన వెంటనే ప్రమోషన్లు, రేషనలైజేషన్ చేస్తామని, తదుపరి ఖాళీలు భర్తీ చేయుటకు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

### డిఎస్‌సిలో మెడికల్ బిల్లులు ఆన్‌లైన్ ద్వారా ఉత్తర్వులు

డిఎస్‌సిలో మెడికల్ బిల్లులు మంజూరులో జాప్యం నివారించాలని పాఠశాల విద్య డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశాము. పాఠశాల విద్యా కమీషనర్ చొరవతో జనవరి నుండి డిస్‌చార్జి కాబడిన బిల్లులు ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకు సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు డైరెక్టర్ తెలిపారు. దీనిపై త్వరలో ఉత్తర్వులు విడుదల చేస్తామన్నారు. ఎంఇఓ/ హెచ్ఎం / డివైఇఓ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. ఒరిజినల్ సెట్ ఒకటి డిఎస్‌సికి పోస్టు చేయాల్సి వుంటుంది. ఏ స్టేజిలో ఎవరివద్ద వున్నది ఉపాధ్యాయునికి మెసేజ్ వస్తుంది. డిఎంఇ పరిశీలన తర్వాత డిఎస్‌సి నుండి ఆన్‌లైన్‌లో ఉత్తర్వులిస్తారు.

### ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యారంగ బలోపేతానికి తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి యుటియఫ్ విజ్ఞప్తి చేసింది. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయించాలని, మౌలిక వసతులు కల్పించాలని, ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు నూతన స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం ఉత్తర్వులు ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డిలు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులు నూతనోత్సాహంతో వృత్తికి అంకితమై విద్యార్థులు, ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై మరింత నమ్మకం కల్గించే విధంగా పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలని యుటియఫ్ నేతలు ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న: 1 **గర్భిణి అయిన ఒక మహిళా ఉపాధ్యాయురాలు ఏప్రిల్ 23 పాఠశాల ఆఖరి పని దినము విధులకు హాజరై; జూన్ 5న ప్రసవిస్తే ప్రసూతి సెలవులు ఎప్పటి నుండి వినియోగించుకోవచ్చు?**

2 **ఒక ఉపాధ్యాయురాలు 27.10.2015 నుండి 21.04. 2016 వరకు తన మొదటి ప్రసూతి సెలవు వినియోగించుకున్నచో రెండవ ప్రసూతి సెలవును 2017 జూన్ నుండి 180 రోజులు వాడుకోవచ్చా?**

**- బి.సురేష్, అరసవల్లి, శ్రీకాకుళం**

**జవాబు:1** ఎఫ్ఆర్ 82 రూల్ 21 మరియు జిఓ నం.463 తేది. 4.05.1979 ప్రకారం వేసవి సెలవుల మధ్యలో ప్రసవిస్తే, ప్రసవం అయిన రోజు నుండి వేసవి సెలవు లు పోను మిగిలిన రోజులు ప్రసూతి సెలవుగా వాడు కోవచ్చు.

2 ఇద్దరు జీవించివున్న పిల్లల వరకు ఎన్నిసార్లైనా ప్రసూతి సెలవు వాడుకోవచ్చు.

ప్రశ్న : **నేను జీత నష్టపు సెలవు పెట్టి ఎంఇడి చదవాలని అనుకొంటున్నాను. జీత నష్టపు సెలవు వలన నేను ఏమి నష్టపోతాను?** **- వై.బాలకృష్ణ**

**జవాబు :** జీత నష్టపు సెలవు పెట్టినంతకాలం ఇంక్రిమెంట్, అప్రయత్న పదోన్నతి పథకం (6/12/18/24/) స్కేళ్ళు, వాయిదా పడతాయి. 36 నెలలకు మించిన జీతనష్టపు సెలవు కాలం పెన్షన్‌కు అర్హదాయక సర్వీస్‌గా పరిగణించబడదు.

ప్రశ్న : **బోన్ టిబికి ప్రత్యేక సెలవు వున్నదా?**

**- యండి రఫి అహ్మద్, దామరమడుగు, నెల్లూరు**

**జవాబు:** 6 నెలల వరకు పూర్తి జీతపుపై అర్ధజీతపు సెలవు మంజూరు చేస్తారు.

ప్రశ్న : **నా భార్య వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. రిటైర్మెంట్‌కు ముందు సెలవు వుందని పెన్షన్ పేపర్లు పంపుట లేదు. లాయర్ నోటీస్ ఇవ్వవచ్చా?**

**- ఎంవివి సుబ్బారావు, టీచర్స్ కాలనీ**

**జవాబు :** సెలవు మంజూరు చేసి పెన్షన్ పేపర్లు పంపవలసిన బాధ్యత సంబంధిత అధికారిదే. మీరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయండి. అయినా ఫలితం లేనప్పుడు న్యాయపరమైన విధానం అనుసరించ వచ్చు.

ప్రశ్న : **నేను ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ పొందాను. అర్ధజీతపు సెలవుకు నగదుకు నిరాకరిస్తున్నారు. కొందరు కోర్టుకు వెళ్ళి తెచ్చు కున్నారని తెలుస్తోంది. నేను ఎలా పొందగలను.**

**- ఎస్.వెంకటరమణ, తాడేపల్లి గూడెం**

**జవాబు :** కోర్టుకు వెళ్ళిన ఉపాధ్యాయులకు సైతం అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకొనుట ప్రభుత్వం తరపున కోర్టులో అప్పీల్ చేయుటకు మెమో నం.7380; తేది. 12.05.2016. యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, ఫ్యాప్టో, జెఏసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. త్వరలో ఉత్తర్వులు వస్తాయి.

ప్రశ్న : **నేను డిఎస్‌సిలో హామీ పత్రంపొంది 8-7-2011న చేరాను. 8-7-2013న రెగ్యులర్ అయ్యాను. పిఆర్‌సిలో ఎస్‌జిటి కనీసం వేతనంలో స్థిరీకరణ చేశారు. నాతో చేరిన టీచర్‌కి పిఆర్‌సి ప్రకారం మంజూరు చేశారు. నేను ఏమీ చేయాలి?**

**- పి.గోపాలకృష్ణ, తూర్పుగోదావరి**

**జవాబు :** హామీ పత్రాలవారి విషయంలో తగు న్యాయం చేయాలని, వారి జూనియర్లకన్నా తక్కువ వేతనం తీసుకొనే పరిస్థితి నివారించాలని యుటియఫ్, ఎంఎల్‌సిలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఫైలు ప్రాసెస్‌లో వుంది. సానుకూల ఉత్తర్వులు వస్తాయని ఆశిద్దాం.

ప్రశ్న : **నేను డిఇఓ గారి ముందస్తు అనుమతితో లీన్‌పై ఇతర రాష్ట్రంలో ఉద్యోగానికి ఎంపిక కాబడినాను. నేను ఆ ఉద్యోగంలో ఇమడలేకపోతే తిరిగి నా స్వంత పోస్టుకు రావచ్చునా? జిఓ తెలుపగలరు.**

**- యం.చంద్రశేఖర్, రాయదుర్గం, అనంతపురం**

**జవాబు :** జిఓ నం.127; తేది.08.05.2012 ప్రకారం క్రొత్త పోస్టులో ప్రొబేషన్ డిక్లేర్ అయిన తేది, లేదా ప్రొబేషన్ డిక్లేర్ అయినట్లు భావించబడే తేదీ లేదా నూతన పోస్టులో చేరిన తేదీ నుండి 3 సం॥లలో ఏది ముందైతే ఆ తేదీ వరకు పాత పోస్టుపై లీన్ కొనసాగుతుంది. అప్పటిలోగా మీరు పాత పోస్టుకు వచ్చే అవకాశం వుంటుంది.

ప్రశ్న : **నేను ఒక మండలం నుండి మరొక మండలమునకు బదిలీపై వెళ్ళాను. నా సేవా పుస్తకములో పాత మండలంలో నమోదులలో తప్పులున్నవి. అప్పులు ఎంఇఓ రిటైర్ అయ్యారు. ప్రస్తుత రెండు మండలాల ఇద్దరు ఎంఇఓలు సరిచేయడానికి నిరాకరిస్తున్నారు. పరిష్కారం తెలుప గలరు.** **- కె.లేఖన, బనగానపల్లి, కర్నూలు**

**జవాబు :** సంబంధిత ఆధారాలతో ప్రస్తుత మండల విద్యాశాఖాధికారి సరిచేయవచ్చును. అవసరమైతే జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేయండి.

ప్రశ్న : **నా భార్య ప్రసూతి సెలవు పెట్టుకొంటే, ఈ సం॥లో ఎన్ని సిఎల్‌లు వాడుకోవచ్చును? దామాషాగా వాడుకో వాలా?**

**- కె.నరేష్, మెయిల్**

**జవాబు :** రెగ్యులర్ ఉద్యోగులు సెలవులు దామాషాలో వాడుకోవాలనే ప్రభుత్వ ఉత్తర్వులేవీ లేవు. కాబట్టి మొత్తం సిఎల్‌లు వాడుకోవచ్చును.

ప్రశ్న : **భాషా పండితులకు హయ్యర్ క్లాస్‌లు బోధించినందుకు ఎంత అలవెన్స్ చెల్లించబడుతుంది? - వి.మూర్తి, తెనాలి**

**జవాబు :** జిఓ నం.171; తేది.11.12.2015 ప్రకారం నెలకు 150/-లు హయ్యర్ క్లాస్ అలవెన్స్‌గా మంజూరు చేయబడుతుంది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# నిరసనలు - ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

### కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమ్మెకు మద్దతు



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీస్ రెగ్యులరైజేషన్ కోరుతూ గత 16 రోజులుగా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మెకు యుటియఫ్ శ్రీకాకుళం జిల్లాశాఖ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్రలు తెలిపారు.

శ్రీకాకుళం డే & నైట్ జంక్షన్ వద్ద కాంట్రాక్ట్ అధ్యాపకుల జెఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని డిసెంబర్ 18న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ సందర్శించి సంపూర్ణ మద్ధతు తెలియజేశారు.

టిడిపి తన మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ అధ్యాపకుల ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇచ్చినందున, హామీ మేరకు రెగ్యులరైజేషన్ చేయాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకుల, ఉద్యోగుల జీతాలను రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పెంచాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల జెఏసి నాయకులు హెచ్.రామ్మోహన్ దొర, శ్రీనివాస యాదవ్, ఠాగూర్, నర్సింగరావు, వేణుల నాయకత్వంలో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలిపారు.

**విజయనగరం జిల్లా**

### మున్సిపల్ పాఠశాలల్లో జిఓ 14ను రద్దు చేయాలని నిరసనలు




విజయనగరంలో జనవరి 4న విజయనగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం మున్సిపల్ కార్యాలయల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

విజయనగరంలో నిరసన కార్యక్రమం అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వివరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, కె.శేషగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సూర్యనారాయణ, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాలూరు, బొబ్బిలిలో జరిగిన నిరసన కార్యక్రమాలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్ధి ఎ.అజశర్మ, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జి.వెంకటరావు, వై.శ్యాము, సుధాకర్, శ్రీనాథ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, రోజారాణి, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీ మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు, ప్రస్తుత జిఓ 14 వలన డ్రాప్‌అవుట్స్ పెరుగుతుందని, బడుగు బలహీన వర్గాల పిల్లలు బడులకు దూరం అవుతారని, విద్యాహక్కు చట్టం నిర్వీర్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం కె.భాస్కరరావు, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### టిఏఆర్ఎల్ (తర్ల్) శిక్షణా కార్యక్రమంపై విముఖత పలు చోట్ల నిరసనలు



విజయనగరం జిల్లాలో ప్రథమ్ ఆర్గనైజేషన్‌తో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా అన్ని మండలాల్లో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రథమ్ రూపొందించిన తెలుగు, గణితం సిలబస్‌లు ఏ మాత్రం విద్యార్ధులకు ఉపయోగపడవని, కాలాన్ని వృధా చేసే కార్యక్రమంగా వుందని ఉపాధ్యాయులు నిరసించారు. సిసిఇ పద్ధతిలో ప్రస్తుతం బోధిస్తున్న నేపథ్యంలో ఆ పద్ధతికి భిన్నంగా ఉందని విరుచుకుపడ్డారు. ఎక్కువ మండలాల్లో శిక్షణా శిబిరాల వద్ద ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దుకై, పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. శిబిరాల వద్దకు యుటియఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వాలు పాల్గొని పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు సారాంశం, ప్రభుత్వాల వైఖరులను వివరించారు.

**కృష్ణా జిల్లా**

### విద్యాహక్కు చట్టానికి మంత్రి తూట్లు

**విజయవాడ :** విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడిచేలా మున్సిపల్ మంత్రి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.మల్లికార్జునరెడ్డి అన్నారు. మున్సిపల్ స్కూళ్లలో తెలుగు

మీడియాన్ని అర్థంతరంగా రద్దు చేయడాన్ని నిరసిస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు జనవరి 5న ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో బోధన కొనసాగించాల్సిందేనన్నారు. తెలుగు భాషాభిమాని కె.వినోదరావు మాట్లాడుతూ మార్పు శాస్త్రీయ పద్ధతిలో జరగాలే కానీ అశాస్త్రీయంగా కాదన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, జిల్లా కోశాధికారి ఎ.కృష్ణ సుందరావు, విజయవాడ సిటీ ప్రధానకార్యాదర్శి ఎం.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఐ.కార్నియల్ తదితరులు పాల్గొన్నారు.

### కడప జిల్లా

## మున్సిపల్ పాఠశాలల్లో తెలుగుమీడియం రద్దును విరమించుకోవాలి



మున్సిపల్ పాఠశాలలో తెలుగు మీడియం రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఓను ఉపసంహరించుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయ కుమార్, ఎస్.వి.సుబ్బరాజులు డిమాండ్ చేశారు. జనవరి 4న స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద ప్రభుత్వ జారీ చేసిన జిఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో అర్థాంతరంగా విద్యా ర్థులందరినీ మీడియం మార్పు చేయాలనే నిర్ణయం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు.

మున్సిపల్‌శాఖ తమ ఏకపక్ష వైఖరిని తక్షణమే మార్చుకోవాలని జిఓ 14ను తక్షణమే ఉపసహరించుకోవాలని, విధానపరమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఉపాధ్యాయ సంఘాలతో, మేధావులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలని వారు డిమాండ్ చేశారు.

గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.రూతుఆరోగ్యమేరి, జిల్లా కార్యదర్శులు వై.రవికుమార్, వై.మస్తా నయ్య, కె.గంగన్న, నాయకులు దేవదత్తం, నరసింహారావు, జి.వెంకట సుబ్బయ్య, సివి రమణ, మస్తాన్‌భాష, శివశంకర్, సి.లింగారెడ్డి, రఫిక్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగం గా కార్పొరేషన్ కార్యాలయం వద్ద డిసెంబర్ 30న ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కమీషనరు విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని గత 3 సం॥లుగా అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినా పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. కమీషనర్ తన తీరు మార్చుకొని సమస్యల పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పాఠశాలల్లో ఖాళీగా వున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల ఖాళీలను ప్రమోషన్స్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, ఐఐటి ఫౌండేషన్ పేరుతో కార్పొరేషన్ పాఠశాలల్లో కార్పొరేట్ జోక్యాన్ని విరమించు కోవాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సమస్యలు 2017 జనవరి 15కు పరిష్కరించకపోతే జనవరి 16 నుండి రిలే నిరాహార దీక్షలు, 30న కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి ఉంటుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.లక్ష్మిరాజ, వివిధ సంఘాల నాయకులు ఎస్ఎండి బాషా, ఎబి రామకృష్ణ రాజు, ఎస్.వెంకటసుబ్బరాజు, పి.వెంకటరామిరెడ్డి, బి.సుబ్బ రాయుడు, సయ్యద్ ఇక్బాల్, కె.వీరన్న, ఎ.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలి

మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియంను కొనసాగించాలని లేని పక్షంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు నగర అధ్యక్షులు జి.సర్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జనవరి 4న జరిగిన నిరసన కార్యక్రమాన్ని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్. నరసింహుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలని, అందరితో చర్చించాలని ప్రతి ప్రాథమిక పాఠశాలలో తెలుగు మీడియం కొనసాగిస్తూ ఆంగ్ల ఉపా ధ్యాయుడిని నియమించాలని, ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు జయభరత్‌బాబు, వెంకటేశ్వర్లు, భాస్కరరెడ్డి, ప్రకాశరావు, రమేష్‌నాయుడు, రవికుమార్, ఆదినారాయణ బుడన్న, భీమరాయుడు, చందర్‌భాష, జయరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

## మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం


అనంతపురం నగరపాలక సంస్థ ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో జనవరి 4న మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేయటంపై నిరసన కార్యక్రమం చేయడము జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మహ్మద్‌జిలాన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో అర్థాంతరం గా విద్యార్థులందరినీ మీడియం మార్పు చేయాలని నిర్ణయం వల్ల వారందరూ తీవ్రంగా నష్టపోతారన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్‌వివి రమణయ్యలు మాట్లాడుతూ ఏ మీడియం చదవాలో విద్యార్థులకు ఆప్షన్ ఇవ్వాలి అన్నారు. కార్పొరేట్ విద్యావ్యాపారాలు పెంచుకోవడం కోసం ఇంగ్లీషు మీడియం తప్ప వేరే భాష చదవలేని వాతావరణాన్ని సృష్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, జిల్లా యుటియఫ్ నాయకులు తిప్పయ్య, రామప్పచౌదరి, నాగేంద్ర, శ్రీనివాసులు, విజయకుమార్, సలావుద్దీన్, నాగేంద్ర, రమేష్ రెడ్డి, నల్లప్ప, వీర ఓబులు, రామాంజనేయులు, వెంకటరాయుడు, సాయి నాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. కమీషనర్‌కి వినతిపత్రం ఇవ్వడమైనది.

# సదస్సులు, సమావేశాలు, స్టడీ సర్కిల్స్

## శ్రీకాకుళం జిల్లా

### మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్



మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్‌రూల్స్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా విడుదల చేయడం పట్ల జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్ రవీంద్ర, శ్రీకాకుళం నగరపాలక సంస్థ యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.రామారావు, పి. సూర్యప్రకాష్‌లు హర్షం వ్యక్తం చేశారు. జిఓలో ఉన్న అసంబద్దాలను సవరించాలని కోరారు. శ్రీకాకుళం ఎన్జీఓ హోంలో నగర అధ్యక్షులు టి.రామారావు అధ్యక్షతన మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయుల సమావేశం డిసెంబర్ 8న జరిగింది.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ టీచర్లకు సర్వీస్ రూల్స్ సాధనకై యుటియఫ్ నికరంగా పోరాడిందని తెలిపారు. నగరశాఖ గౌరవాధ్యక్షులు ఎస్ఎస్ ప్రధాన్, సహాధ్యక్షులు భరద్వాజ్, ఆడిట్ సభ్యులు కెవిడి ప్రసాద్, నాయకులు ఎ.చిన్నవాడు, పి.మోహన్‌రావు, నిరంజన్, తాతారావు, హరనాథ్, పివి రమణమూర్తి, మధుబాబు, నారాయణరావు, గణపతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### 42వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల జయప్రదానికి విస్తృత ప్రచారం విభిన్న కార్యక్రమాలు

విజయనగరంలో యుటియఫ్ 42వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల జయప్రదానికి విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. 34 మండలాలు, పట్టణాల శాఖా సమావేశాలు నిర్వహించడం జరిగింది. 3 కేంద్రాలలో కౌన్సిల్ సందర్భంగా సదస్సులు నిర్వహించారు. పార్వతీపురంలో "విద్యారంగంపట్ల ప్రభుత్వం ఏం చేయదలచుకుంది? ఉపాధ్యాయులు ఏం చేయదలుచుకున్నారు" అనే అంశంపై జరిగిన సదస్సులో ఉత్త రాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడారు. సాలూరులో గిరిజన విద్యా రంగంపై జరిగిన సమావేశంలో విజయగౌరి పాల్గొన్నారు. బొబ్బిలిలో జరిగిన సదస్సులో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పి.సత్యం నాయుడు, ఎన్‌జిఓ నాయకులు సురేష్‌లు పాల్గొన్నారు.

**వివిధ రకాల పోటీలు :** జిల్లా స్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలు పార్వతీపురంలో నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగాయి. బొబ్బిలిలో షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు జిల్లా కార్యదర్శులు పి.మధు, వి.ప్రసన్న కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. గెలుపొందిన విజేతలకు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో బహుమతులు అందజేశారు.

**కౌన్సిల్ సమావేశాల జయప్రదానికై ఆహ్వానిస్తూ** 10వేల కరపత్రాలు ముద్రించి అన్ని పాఠశాలలకు అందజేయడం జరిగింది. ఉపా ధ్యాయుల ప్రదర్శన, బహిరంగ సభల జయప్రదానికి 6వేల పోస్టర్లను ముద్రించి విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కౌన్సిల్‌కు హాజరుకావడానికి, విజయ నగరం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి, గౌరవాధ్యక్షు లు ఎ.శివవర్మ, జిల్లా కోశాధికారి రమేష్ పట్నాయక్, జిల్లా కార్యదర్శు లు ఇ.రాములప్పడు, జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీ మోహన్, జి.నిర్మల, జి.వెంకటనాయుడు, జి.వెంకటరావు, ఎల్. శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిరియాల కృష్ణారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.నాగరాజు, ఎ.సత్యశ్రీనివాస్, జి.పార్వతి, టి.రమేష్, ఎం.అప్పల నాయుడు, వై.స్వామినాయుడు, జె.ఎ.వి.ఆర్.ఈశ్వరరావు, పి.మధు సూదనరావు, వి.ప్రసన్నకుమార్, పి.లక్ష్మణ్‌లు 10 రోజుల పాటు కృషి చేశారు. పూర్తి సహాయ సహకారాలను రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి డి.రాము అందజేశారు. కౌన్సిల్ పనిలో పూర్తిగా సమయం కేటాయించిన 20మంది వాలంటీర్లు పట్టుదలగా పనిచేశారు. వారికి రాష్ట్ర కౌన్సిల్‌లో ఘనమైన అభినందనలు తెలియ జేశారు.

## తూర్పుగోదావరి జిల్లా

### మున్సిపల్ సర్వీస్‌లో అసంబద్ధాలను తొలగించాలి



మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ నందలి అసంబద్ధాలను తొలగించాలని యు.టి.ఎఫ్, తూర్పుగోదావరి జిల్లా శాఖ కార్యవర్గం డిమాండ్ చేసింది. రాజమండ్రి అల్యూమినియం అసోసియేషన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం డిసెంబర్ 18న జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కె.యస్‌యస్. ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ నందలి అసంబద్ధాలను తొలగించాలని, ఎయిడెడ్ పాఠశాలలలో ఉపాధ్యా యుల రేషనలైజేషన్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథకం నివేదికను పథకం ఉపాధ్యక్షులు చక్రవర్తి, పత్రిక నివేదికను జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు, ప్రచురణల నివేదికను చక్రవర్తి, మహిళా సబ్‌కమిటీ నివేదికను జిల్లా కార్యదర్శి యం.విజయగౌరి, మున్సిపల్ సబ్‌కమిటీ నివేదికను జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు, ఏజన్సీ

సబ్‌కమిటీ నివేదికను జిల్లా కార్యదర్శి ఇ.చైతన్యకిరణ్, ఆడిట్ కమిటీ పని విభజనను కన్వీనర్ వి.వి.రమణలు ప్రవేశపెట్టారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ జి.ప్రభాకరవర్మ, ఎన్.అరుణకుమారి, కె.వి.ప్రసాద్ బాబు, బేతినీడి శ్రీనివాసరావు, పి.కిష్టయ్య, యం.విజయగౌరి, జె.సత్య నారాయణ, జి.అప్పల నాయుడు, టి.ఇ.వాషింగ్టన్, ఎ.షరీఫ్, పి.నాగేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, వి.చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌పై అవగాహనా సదస్సులు :**

డిశంబర్ 7వ తేదీ రాత్రి మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌పై జిల్లాలోని 7 మున్సిపాలిటీలకు, 2 కార్పొరేషన్లకు జిల్లాలోని అన్ని కేంద్రాలలో అవగాహనా సదస్సులు నిర్వహించడమైనది. జిల్లా ఆఫీసు బేరర్స్, రాష్ట్ర బాధ్యులు ఆయా కేంద్రాలలో పాల్గొని సర్వీస్ రూల్స్‌పై అవగాహన కల్పించారు.

**మున్సిపల్ సబ్ కమిటీ సమావేశం :**

డిసెంబర్ 24న పి.బి.ముత్తారావు యు.టి.ఎఫ్ టీచర్స్ హోమ్, రాజమండ్రి నందు మున్సిపల్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించ బడినది. ఈ సబ్ కమిటీ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాద్ హాజరై సర్వీస్ రూల్స్ నందలి అసంబద్ధాలపై మాట్లాడారు. సమావేశంలో సబ్ కమిటీ కన్వీనర్ యం.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్లు డి.ఏడుకొండలు మరియు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల బాధ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ

**కోరుకొండ:** కోరుకొండ మండల వనరుల కేంద్రంలో దివంగత ఐ.శ్రీనివాసరావు సంస్మరణ సభ మరియు కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ కార్యక్రమం డిసెంబర్ 22న కోరుకొండ మండల శాఖ అధ్యక్షులు యం.భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన యం.పి.పి బుద్దా వెంకట రమణమూర్తి మండల విద్యా శాఖాధికారి యస్.ఎన్.త్రినాధ రావు, యు.టి.ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ జి.వి.శివ బాబుల చేతుల మీదుగా ఐ.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఒక లక్షా యాభై వేల చెక్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకొండ పమండల శాఖ బాధ్యులు కె.రమేష్ కుమార్, కె.మోహన్ కుమార్, కె.వి.యస్.ప్రకాశరావు, జి.పి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణా కేంద్రం

తూర్పుగోదావరిజిల్లా తొండంగి మండలంలో ఏర్పాటు చేయ తలపెట్టిన దివీస్ ఫ్యాక్టరీ వలన పర్యావరణ ఇబ్బందులు, మత్స్యకారులకు ఉపాది కోల్పోవడం వంటి వాటితో స్థానికులు దీనిని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం భయానక వాతావరణం నెలకొన్నది. అప్రకటిత కర్ఫ్యూ కొనసాగు తున్నది. దీనితో అక్కడ ప్రాంత విద్యార్థులు చదువుమీద దృష్టి పెట్టడానికి ముఖ్యముగా పదవతరగతి విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండ చూడడానికి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని యు.టి.ఎఫ్ తూర్పగోదావరి జిల్లా శాఖ సమాజిక స్పృహతో నిర్ణయం తీసుకొని సెంటర్‌ని ప్రారంభించింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శి టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి తొండంగి మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.చంటిబాబు, డి.శివబాబు, సెంటర్ కన్వీనర్లు పి.సత్తిబాబు, జి.కొండబాబు, ఫాకల్టీలు కె.వి.ఎల్.వరప్రసాద్, కె.పరమేశ్వరరావు, కేతాడ మనేశ్వరరావులు పాల్గొన్నారు.

## రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి సమస్యలపై ప్రాతినిధ్యం

సర్వీస్‌రూల్స్ అసంబద్ధాలపై డిసెంబర్ 24న రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాద్, మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ యం.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ వినతి పత్రంలో మున్సిపల్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోష్టులను జోనల్ కాడర్ చేసి గెజిటెడ్ హోదా ఇవ్వాలని, జీతములు ఇచ్చే అధికారాలు ఇవ్వాలి. మున్సిపల్ విద్యాశాఖాధికారుల పోష్టులను మంజూరు చేయాలి. మున్సిపల్ విద్యాశాఖాధికారుల పోస్టులను మంజూరు చేయాలి. అన్ని మున్సిపాలిటీలకు మోడల్ ప్రైమరీ పాఠశాలలను మంజూరు చేయాలని తదితర అంశాలు చర్చించారు.

ఈ ప్రాతినిద్యంలో కార్పొరేషన్స్, మున్సిపాలిటీల బాధ్యులు జె.వి.వి.సుబ్బారావు (కాకినాడ), యం.డి.అలీం బేగ్, ఆర్.వి.వి.సత్య నారాయణ మూర్తి గంగాధర్ (రాజమండ్రి), బొక్కా రామకృష్ణ (అమలాపురం), టి.శ్రీనివాస్ (పిఠాపురం), యం.శివప్రసాద్, జి.వెంకట్రావు (పెద్దాపురం), పి.గిరిధర గోపాలరావు, కె.వి.వి.సత్య నారాయణ (సామర్లకోట), బి.సతీష్ బాబు, రామచంద్రారెడ్డి (మండ పేట), డి.ఏడుకొండలు, జి.వి.హనుమాన్, సి.హెచ్.వి.వి.సత్య నారాయణ మూర్తి (రామచంద్రాపురం), ఎ.ఎన్.డి.లలితమ్మ (తుని) తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

## నోట్ల రద్దు వెనుక వాస్తవాలపై విశ్లేషణ అవసరం



**భీమవరం :** కలిదిండి రాఘవ రాజు టీచర్స్ హోమ్ యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంనందు ఎంప్లాయిస్ & టీచర్స్ స్టడీ సర్కిల్స్ ఫోరం తరపున "పెద్ద నోట్ల రద్దు - ప్రజలపై ప్రభావం" అనే అంశంపై డిసెంబర్ 16న అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ప్రధాన వక్తగా హాజరై ప్రసగించారు.

ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ద్రవ్యపరమైన హీనతతో బాధ పడుతోందని కె.నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ చెడ్డదని, ఉపయోగం లేనిదని తాను చెప్పనని అయితే దానికి ముందుగా ఆర్థిక వ్యవస్థ స్వరూపం మార్చాలని స్పష్టం చేశారు. పెద్ద నోట్ల రద్దు వెనుక ఉన్న వాస్తవాలపై ఆర్థిక విశ్లేషణ అవసరమన్నారు. నగదు రహిత లావాదేవీల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభపడతాయని, చిల్లరవర్తకులు అంతరించే ప్రమాదముందని వివరించారు. అభివృద్ధి చెందిన దేశాలలో కూడా నగదు రహిత లావాదేవీలు పూర్తిస్థాయిలో జరగడం లేదని అన్నారు. నగదు రహిత విధానం మన దేశ పరిస్థితులకు సరిపడదని అన్నారు.

ఈ సభకు జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సంఘం రాష్ట్ర కోశాధికారి సిహెచ్.సత్యనారాయణ రాజు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.బాబురావు, పెన్షనర్స్ సంఘం భీమరం డివిజన్ అధ్యక్షులు జేమ్స్ హాజరైనారు.

ఈ కార్యక్రమాన్ని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీ మూర్తి, జిల్లా కార్యదర్శులు ఎంఐ విజయకుమార్, సిహెచ్.పట్టాభి రామయ్య, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు నిర్వహించారు.

### ఆకివీడు మండల శాఖ కార్యాలయం ప్రారంభం




**ఆకివీడు :** పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడునందు డిసెంబర్ 22న జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ ఆకివీడు యుటియఫ్ కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఆకివీడు యుటియఫ్ మండల అధ్యక్షులు ఏ.రామశేషుబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్‌కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అనుమతించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వమే చర్యలు చేపట్టాలని, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్‌కార్డులు వర్తింపజేసి ఉద్యో గోన్నతులు ఇవ్వాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ డిఇఓ జిల్లాలో ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల్లోని హెచ్ఎం పోస్టుల భర్తీకి స్కూలు అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎం.ఐ.విజయకుమార్, సిహెచ్.పట్టాభిరామయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.యోహాన్, ఆకివీడు మండల ప్రధానకార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎం. జోబాబు, అప్పలనాయుడు, రాంబాబు, విజయకుమార్, వెంకటస్వామి పాండురంగారావు, జ్ఞానానందం, ప్రేమానందం, నాగలక్ష్మి, రవి కుమారి, ఫ్లారెన్స్, వెంకటలక్ష్మి, సతీష్, ఆర్‌విఎస్ నారాయణ, దుర్గా రావు, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

### ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

యుటియఫ్ గుంటూరు జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం యుటియఫ్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన డిసెంబర్ 18న జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు ప్రసంగిస్తూ ప్రస్తుతం ఉపాధ్యాయులు అనుభవిస్తున్న హక్కులు అన్నీ ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద కాకుండా పోరాటాల ద్వారానే సాధించుకున్నామని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, ఫైల్స్ ఆగ మేఘాలమీద నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కరిస్తూ జిఓలు విడుదలచేసి, వాటిని అమలు చేయాలన్నారు.





యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగంలో వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ చేయడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. నూతన విద్యా విధాన ముసాయిదాను సవరణ చేయాలని కోరారు. మున్సిపల్ సర్వీస్‌రూల్స్‌కు సవరణ అవసరమన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో మన కార్యకర్తలు కీలక భాగస్వామ్యం వుండాలని కోరారు. జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షులు జి.విజయసారధి, బి.ఆదిలక్ష్మి, టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, కె.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**క్రోసూరు :** పెద్ద నోట్ల రద్దు – ప్రభావాలు అనే అంశంపై గుంటూరు జిల్లాలోని అచ్చంపేట, క్రోసూరు మండలాలు సంయు క్తంగా యుటియఫ్ ఆధ్వర్యంలో స్టడీసర్కిల్‌ను క్రోసూరు మండల ఎంఆర్‌సినందు డిసెంబర్ 28న నిర్వహించ బడినది. ముఖ్య వక్తగా అచ్చంపేట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ.లక్ష్మీశ్వర రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శులు బి.నరసింహారెడ్డి, కె.కుసుమ కుమారి, సాధ్ధినిక బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

### ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుందాం
### ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం



రాబోయే శాసనమండలి ఎన్నికలలో ఉద్యమ అభ్యర్థులను గెలిపిం చాలని ఉపాధ్యాయుల సంఘాల ఐక్యవేదిక నాయకులు ఉమ్మడి

వేదికలో ప్రకటించారు. జిల్లా యుటియఫ్ కార్యాలయంలో జనవరి 3న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయుల సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస రావు, జిల్లా ప్రధానకార్యదర్శి కె.యర్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంగళ్ రెడ్డి, ఆర్‌యుపిపి జిల్లా అధ్యక్షులు సిహెచ్.రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబు, గవర్నమెంట్ కాలేజ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.సురేష్ మరియు యుటియఫ్, ఎస్‌టియు, ఆర్‌యుపిపి, ఏపిఎంఎస్‌టిఎఫ్. జిసిసిఎల్ఏ జిల్లా బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురగుతున్నారని ముఖ్యంగా సర్వీస్‌రూల్స్ లేకుండా ఎంఇఓ పోస్టులు ఖాళీగా వుండి విద్యాభివృద్ధి కుంటుపడుతుందని ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు చర్యలు తీసుకుంటున్నారని పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్‌లకు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సర్వీస్‌రూల్స్, ఏపిజిఎల్ఐ లేక ఇబ్బందులకు గురరవుతున్నారని, కెజిబివి ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రత లేక నిత్యం అభద్రతలో పనిచేస్తున్నారని, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు గత 31 రోజులుగా సమ్మె చేస్తున్నా ఉద్యోగ భద్రతకు హామీ లేదని, కనీస జీత పెంపుదలకు హామీ లేదని వేదిక తెలిపింది.

పిఆర్‌సి ఇచ్చి 2 సం॥లు అయిన నేటికి పిఆర్‌సి అరియర్స్ చెల్లించ లేదు. జనవరి, జులై 2016 డిఏ బకాయిలు చెల్లించలేదు. ఇటువంటి పరిస్థితులతో ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన విఠపు బాలసుబ్రహ్మణ్యం ఎమ్మెల్సీకి ప్రస్తుతం జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో సంపూర్ణ మద్ధతు తెలియ జేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి విఠపు బాల సుబ్రహ్మణ్యం గెలుపునకు జిల్లాలోని ఉపాధ్యాయ మిత్రులందరు కృషి చేయాలని ఐక్యవేదిక కోరింది.

### జిల్లా కార్యవర్గ సమావేశం




ప్రకాశం జిల్లా యుటియఫ్ కార్యదర్శివర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన డిసెంబర్ 26న జరిగింది. ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి నివేదిక ప్రవేశ పెట్టారు. రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ "సావిత్రిబాయిఫూలే" 185వ జన్మదినోత్సవాన్ని అన్ని ప్రాంతాలలో జరిపి విజయవంతం చెయ్యాలని, పండిట్ అప్‌గ్రేడేషన్, ఢిల్లీలో సిపిఎస్ రద్దు కొరకు ఎస్‌టిఎఫ్ఐ ప్రదర్శన పని సర్దుబాటు గురించి, మున్సిపల్ సర్వీస్ రూల్స్‌లోని లోపాలు వివరించారు. సహాధ్యక్షులు ఓవి వీరారెడ్డి, గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, రాజసులోచన సందేశాలిచ్చారు.

అనంతరం మున్సిపల్ సర్వీస్‌రూల్స్‌లోని లోపాలను సవరించాలని ఉపాధ్యాయుల పని సర్దుబాటును సంవత్సరం మధ్యలో జరపరాదని, 2016 జనవరి డిఏను వెంటనే ప్రకటించాలని, పిఆర్‌సి అరియర్స్ విడుదల చేయాలని తదితర తీర్మానాలు సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

### చీమకుర్తిలో యుటియఫ్ భవన నిర్మాణ పనులు

**చీమకుర్తి :** ప్రకాశం జిల్లా చీమకుర్తిలో యుటియఫ్ భవన నిర్మాణంకై పనులు ప్రారంభించారు. డిసెంబర్ 26న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి చీమకుర్తిలో బోరు నిర్మాణం కార్యక్రమం నిర్వహించారు. బోరు కాంట్రాక్టర్, సుబ్బారావు సహకారంతో బోరు వేయించడం జరిగింది. ఈ కార్యరకమంలో మండల యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వర రావు, పి.రమేష్ కుమార్, కోశాధికారి ఎన్.పి.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కె.గంగాధరరావు, మున్సిపల్ కమీషనర్ కె.ఆదినారాయణ, ఎంఇఓ టి.రవి, బండి శ్రీనివాసరావు, ఎంఇఓ బి.పేట, సీనియర్ యుటియఫ్ కార్యకర్తలు వీరారెడ్డి, బి.వసంతరావు, చెంచయ్య, చెన్నయ్య, చల్లా శ్రీనివాసరావు, శ్రీను, హరిప్రసాదు, ఆంజనేయులు, దేవదాసు, హేమంత్, బి.ఆంజనేయులు, డి.రాము, అంజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### నెల్లూరు కార్పొరేషన్ వైవిఎం హైస్కూల్ నుండి విఠపు ఎన్నికల ప్రచారం నేటి నుండి ప్రారంభం

శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా తిరిగి పోటీ చేస్తున్న పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం డిసెంబర్ 5 నుండి ఫిబ్రవరి చివరకు నియోజక వర్గంలోని అన్ని విద్యా సంస్థల్ని సందర్శిస్తానని పేర్కొన్నారు.

వైవిఎంసి ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 5న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ శాసనమండలిలో తూర్పురాయలసీమకు సంబంధించి ఉపాధ్యాయ వృత్తిలో గత 40 సం॥ల అనుభవంతో, ఉద్యోగ-ఉపాధ్యాయ-పట్టభద్రుల ప్రత్యక్ష పోరాటాలలో ముందుండి నడిపించడమే గాకుండా శాసనమండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ తరపున బాధ్యతతో విధానపరంగా చర్చల్లో పాల్గొంటున్నామని తెలియజేశారు.

మున్సిపల్ సర్వీస్ రూల్స్ వివరించి దాని అమలులోగల సాను కూలతలు, సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకొని ప్రభుత్వానికి తగిన సూచనలు శాసనమండలి ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

పై కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండాచారి, గురునాథం, అచ్చయ్యలు మరియు యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిన్న అచ్చయ్య, యుటియఫ్ నగరశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్ రవికాంత్ మరియు ఎస్‌డి జాఫర్ మొహిద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### అకడమిక్ సంవత్సరం చివరలో ఉపాధ్యాయుల సర్దుబాటు తగదు



**తిరుపతి :** తిరుపతి యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం డిసెంబర్ 24న జరిగినది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖరనాయుడు అధ్యక్షత వహించారు. విద్యా సంవత్సరం చివర్లో పని సర్దుబాటు పేరిట ఉపాధ్యాయులను వేదించాలని ప్రభుత్వం చూస్తోందని దీనిని మానుకోవాలని, ఉపాధ్యాయ – విద్యార్థి నిష్పత్తి పేరిట ఉపాధ్యాయులను అదనంగా గుర్తించి భవిష్యత్తులో ఉపాధ్యాయ రిక్రూట్‌మెంట్‌ను చేయకూడదనే దురుద్దేశ్యం తో ప్రభుత్వం వ్యవహరిస్తోందని, విద్యారంగాన్ని ఒక సంక్షేమ రంగంగా కాకుండా ఒక వ్యాపార, పునరుత్పాదక రంగంగా చూస్తోందని, దీనిని విరమించుకోవాలని కోరారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలో పెద్ద ఎత్తున ధర్నా చేసినా కూడా ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు అవలంభిస్తోందని వెంటనే దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని శాసన మండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి కోరారు.

పండిట్, పిఇటి పోస్టులు వెంటనే అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు యివ్వాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సోమ శేఖరనాయుడు, ఎన్.గుణశేఖర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు.


ఈ సమావేశం యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, సహాధ్యక్షులు డి.నిర్మల, కోశాధికారి ఎం.జనార్దన్‌రెడ్డి, నాయకులు ఎన్.సోమచంద్రారెడ్డి, జి.శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శులు ఎన్.రవి ప్రకాష్, కె.వరలక్ష్మి, ఎస్ఎస్ నాయుడు, కె.ముత్యాలరెడ్డి, కె.సూర్య ప్రకాష్, చిన్నస్వామి, జివి రమణ, సదాశివారెడ్డి, శేఖర్, రఘుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జి.శ్రీనివాసులు, నాగభూషణం, మునిరత్నం, కనకాచారి, సికె ప్రకాష్, వై.మధు, వాసు, దండు రామచంద్రయ్య, సుధాకర్ నాయుడు, రమేష్, రామచంద్రయ్య, పరంధామనాయుడు, సుజాత, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకొందాం

**పలమనేరు :** ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రభుత్వ విద్య తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతోందని, దీనిని ఎదుర్కోవడానికి, ప్రభుత్వ విద్య పరిరక్షణ కొరకు ఫిబ్రవరి, మార్చిలో జరిగే శాసన మండలి ఎన్నికలలో ఉద్యమ అభ్యర్థులైన విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, కత్తి నరసింహారెడ్డి, డా॥ గేయానంద్, అజశర్మలను ఎమ్మెల్సీలుగా ఎన్నుకుందామని ఎస్‌టియు, యుటియఫ్, ఆర్‌యుపిపి, హెచ్ఎంఏ, జెవివి, పిఇటిఏ ఇతర ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు పలమనేరు బాలికోన్నత పాఠశాలలో జనవరి 6న జరిగిన డివిజన్ సమావేశంలో ఆయా సంఘాల రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు తీర్మానించారు. ఎన్.సోమచంద్రారెడ్డి, సోమశేఖరనాయుడు (యుటియఫ్), మునెప్ప మొదలి, చంద్రశేఖర్ (ఎస్‌టియు), హైదర్‌భాషా, గోపీనాథ్ (ఆర్‌యుపిపి), తాజుద్దీన్, విజయ్‌కుమార్, ఉమామశేశ్వరరెడ్డి (హెచ్ఎంఏ), యుగంధర్‌బాబు, గిరిధర్‌మూర్తి(జెవివి) తదితరులు మాట్లాడుతూ “ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకొంటోందని విమర్శించారు. ఉన్న పళంగా మున్సిపల్ పాఠశాలలో తెలుగు మీడియంను పూర్తిగా రద్దు చేయాలనడం, విద్యా సంవత్సరం చివర్లో ఉపాధ్యాయుల సర్దుబాటుకు పూనుకోవడం విద్య ప్రైవేటీకరణలో భాగమేనన్నారు. అదే విధంగా ఉపాధ్యాయ, ఉద్యో గులకు సంబంధించి 10 నెలల పిఆర్‌సి బకాయిలు చెల్లించకపోవడం, సంవత్సరం పూర్తయినా రెండు విడతల డిఏ (కరువు భత్యం) చెల్లించక పోవడం దారుణమన్నారు. పిఆర్‌సి కమిటీ చేసిన సిఫార్సులు అమలుకు నోచుకోలేదన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని అన్ని సంఘాలు డిమాండ్ చేస్తున్నా కదలిక లేదన్నారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్ అలాగే ఉన్నాయన్నారు. ఇది కేవలం ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్దుబాటు మాత్రమే కాదని, భవిష్యత్ పోరాటాలకు నాంది అన్నారు. సమావేశంలో సుధాకర్‌రెడ్డి, సిపి ప్రకాష్, గురుమూర్తి, పాపయ్య, సుబ్రమణ్యం, యాసిన్, గోపాలక్రిష్ణయ్య, గణేష్, సిద్ధారెడ్డి, అన్ని సంఘాల కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



**నందలూరు :** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఐకాస సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పిఆర్‌సి బకాయిల విడుదలకు వెంటనే జిఓ జారీ చేయాలని, ఆరోగ్య పత్రాలను పూర్తిస్థాయిలో అమలు పర్చాలని, పండిట్, పిఇటిల పదోన్నతి అంశాన్ని త్వరగా పరిష్కరించాలని కోరారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులంతా ఓటు నమోదు చేసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులు లక్ష్మీరాజా, స్థానిక నాయకులు జయచంద్రరాజు, రౌవూఫ్‌బాషా, మస్తాన్‌రెడ్డి, రమేష్, శ్యామూల్, ప్రేమ్‌కుమార్, నందలూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### గేయానంద్ గెలుపుకు కృషి చేయాలి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న గేయానంద్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి డి.రామశేషయ్య పిలుపునిచ్చారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో మండల ప్రధానకార్యదర్శి బి.రాఘవేంద్ర అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దల సభకు రాజకీయ నాయకులను కాకుండా మేధావులను పంపాలన్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కలిసి రాయలసీమ అభివృద్ధి కొరకు, నిరుద్యోగ సమస్యల ను, రాయలసీమ వెనుకబాటు తనాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. సిపిఎస్ విధానంపై శాసన మండలిలో చర్చింపజేసి సమస్య యొక్క తీవ్రతను ప్రభుత్వానికి తెలిపారన్నారు. నిరంతరం ప్రజల పక్షాన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల సమస్యల కొరకు పోరాడే మేధావులను శాసనమండలికి పంపాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జె.యల్లప్ప, దావబీదు, కౌలన్న, జ్ఞానప్రకాష్, రాజశేఖర్, ఆంజనేయులు, నారాయణ, భీమేష్, శ్రీనివాసులు, జి.నాగరాజు, మాధవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఫిన్లాండ్ తరహా విద్యా విధానం అమలు చేయండి
**-పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం**

ప్రపంచంలో ఫిన్లాండ్ తరహా విద్యా విధానం బాగుందని చెబుతున్నారని, మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నాయకత్వంలో విద్యాశాఖాధికారులు ఆ దేశ విద్యా విధానాన్ని పరిశీలించి వచ్చారని ఆ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో కూడ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని అందుకోసం ఒక విద్యా కమీషన్‌ను నియమించాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సంII / 10 సంII / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు.

**- సంపాదకవర్గం**

### మున్సిపల్ సర్వీస్‌రూల్స్‌లోని లోపాలు సవరించాలి - ఫ్యాప్టో

ప్రభుత్వం ప్రకటించిన మున్సిపల్ టీచర్ల సర్వీస్‌రూల్స్ ఉపాధ్యా యులకు ఉన్న సౌకర్యాలు ఊడ గొట్టాయని వెంటనే లోపాలు సవరించి ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ మేరకు ఫ్యాప్టోతో ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ సర్వీస్‌రూల్స్‌పై సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఫ్యాప్టో కార్యవర్గం డిమాండ్ చేసింది. డిసెంబర్ 27న విజయవాడలో ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి అధ్యక్షతన ఫ్యాప్టో సమావేశం జరిగింది. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజ్, కో-చైర్మన్ లు సిహెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు, పి.పాండురంగవర ప్రసాద్, పి.కృష్ణయ్య, జి.వి. నారాయణరెడ్డి, డెప్యూటీ సెక్రటరీలు యం. రవిచంద్రకుమార్, పఠాన్ వెంకట్రావు, కోశాధికారి జి.శౌరిరాయలు, కార్యదర్శి ఎం.బి.రాజేంద్ర ప్రసాద్, జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఇ.షన్ముర్తి, ఎన్.రఘు రామిరెడ్డి, కె.వెంకటేశ్వర రావు, గిరిరాజ్, శంకర్‌రావు, బట్టు వెంకయ్యలు పాల్గొన్నారు. ఉపా ధ్యాయుల, విద్యారంగ సమస్యలపై చర్చించారు. రెండేళ్ళుగా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, జనవరి నుండి మూడు దశ పోరాట కార్యక్రమాల చేపట్టాలని నిర్ణయించారు.

పనిదినాల్లో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు రద్దు చేయాలని, విద్యా సంవత్సరం చివరలో సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయుల్ని డెప్యుటేషన్స్ వేయడం విరమించుకోవాలని ఫ్యాప్టో కార్యవర్గ డిమాండ్ చేసింది.

### కాంట్రాక్టు లెక్చరర్స్‌ని రెగ్యులర్ చేయాలి - ఫ్యాప్టో

కాంట్రాక్టు లెక్చరర్స్‌ని రెగ్యులచేసి, నూతన పిఆర్‌సి వేతనాలు అమలు చేయాలని ఫ్యాప్టో డిమాండ్ చేసింది. సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలి తప్ప బెదిరింపులకు దిగడం సరైందికాదని అన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ సమ్మెకు ఫ్యాప్టో సంపూర్ణ మద్ధతు ప్రకటించింది.

### మున్సిపల్ సర్వీస్‌రూల్స్ సవరణలకు హామీ - ఫ్యాప్టో

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో మున్సిపల్ సర్వీస్ రూల్స్‌లో సవరించాల్సిన అంశాలు, జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని పండిట్, పిఇటి, పోస్టులు అప్‌గ్రేడేషన్ తదితర సమస్యలు పరిష్కరించాలని జనవరి 4న మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కె.కన్నబాబులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

ఫ్యాప్టో నాయకత్వంతో సమస్యలపై చర్చించిన మున్సిపల్ డైరెక్టర్ కన్నబాబు సానుకూలంగా స్పందించారని ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, ఫ్యాప్టో కో-చైర్మన్‌లు సిహెచ్.జోసఫ్ సుధీర్‌బాబు, పి.పాండురంగవరప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.రవిచంద్ర కుమార్ తెలిపారు.

ఫ్యాప్టో డిమాండ్స్‌పై మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఉపాధ్యాయ సంఘాలతో జనవరి 6వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఫ్యాప్టో నాయకులు తెలిపారు.


# యుటియఫ్ డైరీ ఆవిష్కరణ

2017 యుటియఫ్ డైరీ, క్యాలెండర్లను స్థానిక చెన్నుపాటి భవన్‌లో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, కోశాధికారి కె.సంజీవరెడ్డి, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, సభ్యులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, రంగాచార్యులు, జాషువ జయకుమార్, రాజశేఖర్, కృష్ణా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో పలు డివిజన్, మండల కేంద్రాలలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.

**పశ్చిమగోదావరి జిల్లా**

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 2017 నూతన సంవత్సర డైరీని స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి రాము సూర్యారావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించ డానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటియఫ్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. కార్పొరేట్ విద్యారంగాన్ని నియం త్రించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన మున్సిపల్ టీచర్ల సర్వీసు రూల్సు అనేక అసంబద్ధాలతో కూడికొని ఉన్నదని వాటిని వెంటనే సవరించాలని కోరారు. రాబోయో శాసన మండలి సమావేశాలలో ప్రభుత్వం విద్యారంగం పట్ల వ్యవహరి స్తున్న విధానాలపై నిలదీస్తామని తెలిపారు. విద్యా సంవత్సరం మధ్యలో సర్దుబాటు చేయడం వలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని సర్దుబాటు అనివార్యం అయిన పక్షంలో ఉపాధ్యా యులు ప్రస్తుతం పనిచేస్తున్న మండలాలలో మాత్రమే సర్దుబాటు చేయాలని డిమాండ్ చేసారు. 10వ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాను అగ్రభాగాన నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సాబ్జీతో పాటు జిల్లా కోశాధికారి వి.కనకదుర్గ, జిల్లా కార్యదర్శులు విబివిఎస్ సుబ్రహ్మణ్యం ఆర్.రవికుమార్, ఈ.శివశంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి నరసింహారావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.రాంబాబు, జి.సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**తణుకు :**



తణుకు డివిజన్ యుటియఫ్ శాఖ స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో యుటియఫ్ రాష్ట్ర కమిటీ ప్రచురించిన ఎస్ఎస్‌సి పుస్తకాలు, 2017 డైరీ & క్యాలెండర్స్ శాసన సభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ గారిచే ఆవిష్కరింపజేశారు.

10వ తరగతి విద్యార్థులకు సౌకర్యంగా యుటియఫ్ పుస్తకాలు ముద్రించడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యులు టిజె జయకుమార్, జిల్లా కార్యదర్శి పి.విష్ణుమూర్తి మరియు డివిజన్‌లోని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్‌వి రమణ, ఆచార్యులు, రాంబాబు, బి.రవిప్రసాద్, విజయశ్రీ, శాంతిలత, ఓ.శ్రీను, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**పెరవలి :**



తణుకు డివిజన్‌లోని పెరవలి, పెనుగొండ యుటియఫ్ శాఖలు, స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో యుటియఫ్ రాష్ట్ర కమిటీ ప్రచురించిన ఎస్ఎస్‌సి పుస్తకాలు, 2017 డైరీ& క్యాలెండర్స్‌ను శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావుచే ఆవిష్కరించబడినవి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారిన పరీక్ష పత్రములకు అనుగుణంగా స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయుక్తంగా వుంటుందని వారు కొనియాడారు. జిల్లా కార్యదర్శి ఐ.రాంబాబు నాయకత్వంలో పెరవలి, పెనుగొండ యుటియఫ్ అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరాముడు, శేఖర్ రాజు, భాస్కర్‌రెడ్డి, రమణ, కోటేశ్వరరావు, విశేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**ఉపాధ్యాయుల కరదీపిక యుటియఫ్ డైరీ**

ఉపాధ్యాయులకు వృత్తిపరమైన సమస్యలు పరిష్కారంలో యుటియఫ్ డైరీ కరదీపికగా ఉపయోపడుతుందని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. నేడు యుటియఫ్ కార్యా లయంలో డైరీ 2017ను ఆవిష్కరించుట జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ పక్షాన డైరీలు, జిఓ పుస్తకాలు, ఎస్ఎస్‌సి పుస్తకాలు ముద్రించుట జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు డైరీని విధిగా రాయాల్సిన అవసరం వుందని తెలిపారు.

ఉపాధ్యాయులు జిఓలు పట్ల పూర్తి అవగాహన కలిగించాలని, 2016లో విడుదల అయిన అన్ని జిఓలను కలిపి జిఓల సంపుటి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్. తాండవకృష్ణ తెలిపారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు రాబోవు సంవత్సర కాలంలో అంకిత భావంతో పనిచేయాలని, సామాజిక బాధ్యతతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, ఎన్వి జగదీష్‌కుమార్, డి.లక్ష్మీపార్వతి మరియు సీనియర్ నాయకులు కె.విజయభాస్కర్, వివిధ మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

**అచ్చంపేట :**

గుంటూరు జిల్లాలోని అచ్చంపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఆర్‌సిలో జనవరి 2న మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్‌చే క్యాలెండర్స్, డైరీలు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎ.నాగకుసుమ కుమారి, మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, సీనియర్ నాయకులు కె.హనుమంతరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

విద్యారంగ పరిరక్షణలో యుటియఫ్ పాత్ర ప్రశంశనీయమని జిల్లా కలెక్టర్ కె.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. 2017 జనవరి 1న కలెక్టర్ బంగాళాలో యుటియఫ్ డైరీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కెవి సత్యనారాయణ మాట్లాడుతూ యుటియఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల వరకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటుందని అభినందించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో యుటియఫ్ కృషి బాగుందన్నారు. యుటియఫ్ రూపొందించిన డైరీ, అనుబంధ జిఓ పుస్తకం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడంలో యుటియఫ్ బాగా కృషి చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయకుమార్, ఎస్.వి. సుబ్బరాజు, సహాధ్యక్షురాలు ఆరోగ్యరూతు మేరి, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, గంగన్న, కె.శ్రీకాంత్, శశిధర్, దేవదత్తం, శ్రీహరి, జి.వెంకటసుబ్బయ్య, మస్తాన్‌రెడ్డి, ఎన్.శివశంకర్‌బాబు, రఫిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేస్తూ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థు లను తయారు చేయాలని స్థానిక ప్రజావైద్యులు డా॥ మాలకొండయ్య పేర్కొన్నారు. స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో బి. రాఘ వేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా॥ జి.మాలకొండయ్య యుటియఫ్ క్యాలెండర్, డైరీ, అధ్యాపకదర్శిని ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండు విడతల డిఏను, బాకాయిలున్న పిఆర్‌సి ఆరియర్స్‌ను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ విషయాలను డైరీలో సమగ్రంగా పొందుపరచారని ప్రతి యుటియఫ్ కార్యకర్తల డైరీలోని అంశాలపై, జిఓలపై స్పష్టమైన అవగాహన కలిగి వుండాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు దావీదు, నాగరాజు, పాలాగి, నాగేశ్వరరావు, శ్రీనివాసుల నాయుడు, వీరుపాక్ష, అల్లాబాక్షి, మాధవస్వామి, పాపయ్య, భాస్కర్, కౌలన్న, పెద్దారెడ్డి, నారాయణ, అంజనేయులు, భీమేష్, రామాంజనేయులు, యు.రాజు, దేవపాల్, రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**



2017 సం॥ నూతన డైరీ మరియు క్యాలెండర్లు జిల్లా కార్యాలయం లో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మరియు జిల్లా శాఖ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ డైరీలో ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక విషయాలు ఇందులో పొందుర్చాయని, అక్షరాస్యతకు సంబంధించిన, ఉపాధ్యాయ, విద్యా గణాంకాలు మరియు ప్రభుత్వ రంగానికి సంబంధించిన సమాచారం పొందపరచబడ్డాయి. ప్రతి ఉపాధ్యాయునికి ఉపయోగకరమని తెల్పారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్యలు మాట్లాడుతూ 2016లో విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులు అధ్యాపక దర్శిని-33లో పొందుపరచడమైనది. ఇవి ఉపాధ్యాయులకే కాక పాలనా సిబ్బందికి ఈ అధ్యాపక దర్శిని ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేశారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ గత 42 సం॥లుగా యుటియఫ్ ఆవిర్భావం నుండి డైరీలు, క్యాలెండర్లు విడుదల చేయడము జరుగుతున్నదని, ప్రతి ఉపాధ్యాయుడు తీసుకోవాల్సిన డైరీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరప్ప, నాగేంద్ర, అహోబిలేసు, అనిల్, చంద్రమోహన్, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, కార్యదర్శి మారుతీ శ్రీనివాస్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి మోడల్ టెస్టు పేపర్లు విడుదల

## శ్రీకాకుళం జిల్లా

### యుటియఫ్ ముద్రించిన ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్స్ విడుదల



యుటియఫ్ ముద్రించిన 10వ తరగతి మోడల్ టెస్టు పేపర్స్‌ను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలవలసలో డిసెంబర్ 23న విడుదల చేశారు. ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణకుమారి, ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీరామమూర్తిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గిరిధర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా 10వ తరగతి విద్యార్థులకు ఉపయుక్తంగా, విద్యార్థులకు అందుబాటు ధరలో యుటియఫ్ ఆధ్వర్యం లో ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్స్ రూపొందించి విద్యార్థులకు అందించడం జరుగుతున్నదని, ప్రస్తుత సిసిఇ పద్ధతిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు రూపొందించిన మోడల్ టెస్టు పేపర్స్‌ను విద్యార్థులు వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు ఎన్.నర్సింహామూర్తి, పివిడి ప్రసాద్, పి.లక్ష్మణరావు, ఎన్.రవిబాబు, డి.పెంటయ్య, బి.లావణ్య, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### మోడల్ టెస్టు పేపర్సు విడుదల

**రాజోలు :** యుటియఫ్ రాజోలు మండలశాఖ ఆధ్వర్యంలో రాజోలు మండల విద్యాశాఖాధికారి బోళ్ళ వివి భద్రం యుటియఫ్ మోడల్ టెస్టు పేపర్లు ఆవిష్కరించారు. ఈ పుస్తకాలను మండల పరిధిలో గల 9 హైస్కూళ్ళకు మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, శివకోడు వారికి రాజోలు మండలశాఖ ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కడలి రామ్‌కుమార్, అడబాల కాశీవిశ్వేశ్వర రావు, బిళ్ళ రాచయ్య, మోటూరి సుబ్బారావు, మట్టపర్తి నరసింహారావు, గుండుబోగుల ఎస్‌వివిఎస్ మూర్తి, జి.విజయభాస్కర్, ఆరేటి త్రిమూర్తులు, సిహెచ్‌వి రమణారావు, గటిగంటి శ్రీనివాస్, జె.తాతా రావు, కె.ఫణీంద్ర, ఆరుమిల్లి రోహిణి, కె.శకుంతల, టివిఎల్ సత్యవతి, కెవివి సత్యనారాయణ, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా


### 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు విడుదల



**భీమవరం :** భీమవరంలో డిసెంబర్ 21న భీమవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మద్దూరి సూర్యనారాయణమూర్తి 10వ తరగతి మోడల్ టెస్టు పేపర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యుటియఫ్ ముద్రించిన 10వ తరగతి మోడల్ టెస్టు పేపర్లు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభి రామయ్య, ఎంఎ విజయకుమార్, యుటియఫ్ భీమవరం టౌన్ కోశాధికారి వై.వి.బుచ్చిరాజు, శ్యామల రావు, బ్రహ్మాజీ, జ్ఞానమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### ఎమ్మెల్సీ గేయానంద్‌చే ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్లు ఆవిష్కరణ



యుటియఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్లను ఎమ్మెల్సీ ఎం.గేయానంద్ డిసెంబర్ 18న డిసిఇబి హాలులో ఆవిష్కరించారు. యుటియఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం గురించే కాకుండా సమాజాభివృద్ధి కార్యక్రమంలో ముందు ఉంటుందన్నారు. విద్యారంగ పరిరక్షణ కోసం యుటియఫ్ కృషి చేస్తున్నదన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ యుటియఫ్ తయారుచేసి మోడల్ టెస్టు పేపర్లు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న పేద, బడుగు బలహీనవర్గాలవారి పిల్లలకు అందుబాటులో వుండే విధంగా తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయకుమార్, ఎస్.వెంకటసుబ్బ రాజు, కోశాధికారి బి.హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు జి.ప్రేమ్‌కుమార్, కె.నరసింహారావు, వై.రవికుమార్, నాయకులు రమణమూర్తి పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### విద్యాశాఖాధికారిచే మోడల్ టెస్టు పేపర్లు విడుదల



యుటియఫ్ మోడల్ టెస్ట్ పేపర్స్‌ను జిల్లా విద్యా శాఖాధికారి కె.శ్యామూల్ డిసెంబర్ 20న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ యుటియఫ్ హక్కుల కోసం పోరాటాలతో పాటు అకడమిక్ విషయాల పట్ల కూడా దృష్టిసారిస్తూ సామాజిక స్పృహతో పనిచేస్తున్నదని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ యుటియఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ గత 35 సం॥గా విద్యా విషయక మరియు విద్యార్థి సామర్థ్యాలను మెరుగు పరచేటటు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు.

జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎం.సుధాకర్, రమణయ్యలు మాట్లాడుతూ యుటియఫ్ లాభాపేక్ష లేకుండా పేద బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధి కోసమై తీసుకురావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, సహాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, రామకృష్ణ, నాయకులు సలావుద్దీన్, అనిల్, బసవరాజు, జితేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నుపాటి వర్ధంతి సభలు

**తూర్పుగోదావరి జిల్లా**

**చెన్నుపాటి బాటలో నడవాలి - చెన్నుపాటి వర్ధంతి సభలో యు.టి.ఎఫ్ కార్యకర్తలకు ఐ.వి. పిలుపు**



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య అశయాల సాధన కొరకు యు.టి.ఎఫ్ కార్యకర్తలు కృషి చేయాలని యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. డిశంబర్ 26న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, ముంగండ, పి.గన్నవరంనందు జిల్లా స్థాయి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులుగారి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసేవరకు పోరాడడమే చెన్నుపాటికిచ్చే ఘనమైన నివాళి అన్నారు. అనేక నిర్బంధాలనెదుర్కొని ఉద్యమాలను నిర్మించారని అన్నారు. సీనియర్ నాయకులు గుర్రాల శ్రీరామమూర్తి, యు.టి.ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, సీనియర్ నాయకులు జి.ఆంజనేయులు, బి.హెచ్.రామచంద్రం, సి.హెచ్.రత్నం తదితరులు మాట్లాడారు. యు.టి.ఎఫ్. జిల్లా ఆఫీస్ బేరర్స్ జి.ప్రభాకరవర్మ, టి.కామేశ్వరరావు, జోగా అప్పారావు, కె.వి.ప్రసాద్ బాబు, యస్.జ్యోతిబసు, బేతినీడి శ్రీనివాసరావు, యం.విజయగౌరి, జనిపెల్ల సత్యనారాయణ పెంకే వెంకటేశ్వరరావు, వి.చంద్రశేఖరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి.రమణ, వి.వి.నరసారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ కె.సురేష్ కుమార్, ఎన్.పద్మనాభన్, ఎఫ్.డబ్ల్యూ.యస్ డైరెక్టర్లు బి.ఎన్.వెంకటేశ్వరరావు, స.హెచ్. కేశవరావు, పి.సూర్యచంద్రరావు, బి.బి.ఆర్.ప్రసాద్, వి.బి.కె.బి.యస్. శాస్త్రి, పి.మురుగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పెన్నాడ శ్రీనివాసరావు, యం.రాంబాబు, సీనియర్నాయకుల సి.హెచ్. పేంర్రాజు, వెర్రియ్య, పి.వి.సూర్య నారాయణ, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు, యం.హరిప్రసాద్., యస్.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :** అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ యుటియఫ్ మామిడికుదురు మండలశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు అధ్యక్షతన డిసెంబర్ 19న మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగింది. సీనియర్ కార్యకర్త కుడుపూడి సత్యనారాయణ చెన్నుపాటి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించగా ఎ.కొండయ్య, ఆర్.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసు అమరవీరుల గేయాన్ని ఆలాపించారు. కెఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ చెన్నుపాటి ఎన్నో కష్టాలు అనుభవించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని స్థాపించి ఉ పాధ్యాయులకు రాయితీలు, సదు పాయాలు సమకూర్చి పోరుబాటలో ఉద్యమాన్ని నడిపిన మహనీయు దని నివాళులర్పించారు. కొండయ్య మాట్లాడుతూ చెన్నుపాటి త్యాగాలు, నిరాడంబర జీవితాన్ని వర్ణిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కాటేశ్వరరావు అస్థిత్వ ఉద్యమాలు - ఉ పాధ్యాయుల పాత్ర అనే అంశంపై మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్త సమిష్టి ఉద్యమాలు మాత్రమే ఉపాధ్యాయులకు విజయాలు సమ కూర్చటంలో కీలకపాత్ర పోషించాలన్నారు.

ముఖ్య అతిథి మండల విద్యాశాఖాధికారి పివివి సత్యనారాయణ యుటియఫ్ కార్యకర్తల కార్యదీక్షతను ప్రశంసించారు. జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాఉల సంఘం అధ్యక్షులు ఎం.రవీంద్రనాథ్ చెన్నుపాటికి నివాళులర్పిస్తూ ఉపాధ్యాయుల మనుగడలో యుటియఫ్ పోషిస్తున్న కీలకపాత్రను కొనియాడారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చైతన్యాన్ని కలిగించి కార్యకర్తలను తీర్చిదిద్దుతారని అన్నారు. మండలశాఖ ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సందేశ మిస్తూ వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశంలో ఎం.ఆలీషా, సిహెచ్.వి.రామప్రసాద్, సిహెచ్. కేశవరావు, ఎన్.వరలక్ష్మి, బి.వెంకటరమణ, ఎస్ఎల్ఎన్ ప్రసాద్, కె.సూరిబాబు, జెటిఆర్కె సోమరాజు, ఎం.సత్యనారాయణ, బి.పెద్దిరాజు తదితరులు పాల్గొని సందేశాలిచ్చారు.

**విఆర్ పురం :** యుటియఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 29న చెన్నుపాటి వర్ధంతి పాయం రాజారావు అధ్యక్షతన మినిగురు కులంలో జరిగింది. సమావేశానికి యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి సోడె నాగేశ్వరరావు హాజరై ప్రసంగిస్తూ రాజ్యాంగం కల్పించిన సంఘం పెట్టుకునే హక్కును నాటి పాలకులు హరిస్తుంటే, వారి కుతంత్రాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులందరిని ఐక్యపరచి పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.జగదీశ్, యం.భీమయ్య, సిహెచ్.ప్రసాద్, యం.డి.ప్రసాద్, అబ్బాస్, సింధూరి, సుబ్బలక్ష్మి, వరలక్ష్మి, అమ్మాజి, తులసి వరలక్ష్మి, సునీత, జ్యోత్స్న తదితరులు హాజరయ్యారు.

**రాజోలు :**



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభను రాజోలు మండలశాఖ రాజోలు మండల వనరుల కేంద్రం నిర్వమించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు గోగుస్వామి, రఘునాథరాజు, జిల్లా కార్యదర్శి నల్లి విశ్వనాథ్ పాల్గొని లక్ష్మయ్య సేవలను, యుటియఫ్ ఆవిర్భావానికి వారు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాసర్, ప్రధాన కార్యదర్శి కడలి రామ్‌కుమార్, బిళ్ళ రాచయ్య, అడబాల కాశీ విశ్వేశ్వర రావు, గటిగంటి శ్రీనివాస్, మోటూరి సుబ్బారావు, జిఎస్‌విఎస్ మూర్తి, ఎస్.ఎస్.ఎన్.ఆచార్యులు, కెవిఎస్ఎన్ బాబు, కెవిఆర్ సుబ్రహ్మణ్యం, కె.ఏసుబాబు, జివి భాస్కరరావు, ఎ.త్రిమూర్తులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

**నాగాయలంక :** చెన్నుపాటి ఆశయాలు అందరికీ ఆదర్శమని వారు ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవలు వెలకట్టలేమని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి పేర్కొన్నారు. డిసెంబర్ 17న స్థానిక యుటియఫ్ భవనంనందు మండలశాఖ అధ్యక్షులు బండ్రెడ్డి సాంబ శివరావు అధ్యక్షతన చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ జరిగింది.

యుటియఫ్ కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ స్కీం తీసివేయడం దారుణ మన్నారు. సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలనీ, అది జరిగే వరకు యుటియఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయులపై ఆన్‌లైన్ భారాన్ని వెంటనే తొలగించాలన్నారు. చెన్నుపాటి ఆశయ సాధన లక్ష్యంగా యుటియఫ్ కార్యకర్తలు పని చేయాలన్నారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.శివకోటేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు తాతారావు, కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, జిల్లా కార్యదర్శులు బిజి గోపాలకృష్ణ, వర్రె రాధాకృష్ణ, లెనిన్‌బాబు, కనకారావులతోపాటు మండలశాఖ ప్రధానకార్యదర్శి డొక్కా నవజీవన్, డిఎస్ఎస్ భట్టార్, ఎన్ఎన్ స్వామి దోనె రాధాకృష్ణ, బి.శివరామకృష్ణ, పద్యాల నాగేశ్వరరావు, సబ్బినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా




**తుళ్ళూరు :** స్థానిక బాపూజీ ప్రాథమిక పాఠశాలలో తుళ్ళూరు మండల శాఖ డిసెంబర్ 27న చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ జరిగింది. మండలశాఖ అధ్యక్షులు అడవి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ఆడిట్ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్ మాట్లాడుతూ చెన్నుపాటి ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతేకాక రాష్ట్రవ్యాప్త సంఘాన్ని పెట్టుకునే హక్కు సాధించి పెట్టడం ద్వారా ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని సంఘాలకు ఆరాధ్యుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి యం.సతీష్, సీనియర్ నాయకులు సిహెచ్.సుబ్బా రావు, అరుణ్‌కుమార్, మెహర్‌బాబా, ఈశ్వర్, ఓంకార్, రత్నజ్యోతి, లకుమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా




**ఎమ్మిగనూరు :** మహనీయుల వర్ధంతి సభలు జరుపుకొని వారి ఆశయాలను నెమరువేసుకుంటూ ముందుకు సాగడమే యుటియఫ్ కర్తవ్యమని ఆ సంఘం నాయకులు జె.యల్లప్ప, ఎస్.దావీదు, బి.రాఘవేంద్ర, ఎం. హనుమంతు, ఎన్.నాగమణి అన్నారు. ఉపాధ్యాయుల ఉద్యమ నిర్మాత (పితామహుడు) చెన్నుపాటి లక్ష్మయ్య 48వ వర్ధంతి సందర్భంగా స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి జె. యల్లప్ప మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయాలను అనుసరిస్తూ యుటియఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ సూత్రాలుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారానే చెన్నుపాటికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానప్రకాష్, పెద్దారెడ్డి, టి.విజయ్ కుమార్, రామాంజనేయులు, హనీఫ్, కౌలన్న, కె.నాగరాజు, రామ దాసు, బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**తూర్పుగోదావరి జిల్లా**

### చిరస్మరణీయురాలు సావిత్రిబాయిపూలే



**రాజోలు :** యుటియఫ్ రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలికోన్నత పాఠశాలనందు ప్రధానోపాధ్యాయురాలు ఎల్. అక్కమాంబ అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు జనవరి 3న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే మహిళా విద్యకు, బాలికా విద్యకు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె ఎదుర్కొన్న సమస్యలను, సాధించిన విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కె.శకుంతల, ఎ.రోహిణి, ఆర్. అంబ, కె.రాధికారాణి, యు.రుక్మిణి, ఎం.దుర్గభవాని, టివిఎల్ సత్యవతి, డి.జయమ్మ, డి.ఉమాదేవి, కె.కృష్ణకుమారి, ఎం.ప్రవీణ, వి.సుకేశిని, మండల గౌరవాధ్యక్షులు సిహెచ్.దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు గటిగంటి శ్రీనివాస్, కోశాధికారి జె.తాతారావు, అడబాల కాశి, జి.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### సావిత్రిబాయిపూలే జయంతి



**నాగాయలంక :** సావిత్రీబాయిపూలే జయంతి ఉత్సవాలను జనవరి 3వ తేదీన స్థానిక యుటియఫ్ భవనంనందు నిర్వహించడం జరిగింది. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి సీనియర్ కార్యకర్తలు టి.వైశాలి, వై. విజయలక్ష్మిలు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బిజి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సావిత్రీబాయిపూలేని ఆదర్శంగా తీసుకుని మరింత మెరుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగాయలంక మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.సాంబశివ రావు, డొక్కా నవజీవన్‌లతోపాటు, డిఎస్ఎస్ భట్టార్, బి.శివరామ కృష్ణ, రాధాకృష్ణ, ఆలూరి సునీత, టి.జ్యోతి, తనూజా తదితరులు పాల్గొన్నారు.

**కలిదిండి :** యుటియఫ్ మండలశాఖ జనవరి 3న సావిత్రిబాయి పూలే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఈ సదస్సును బి.ప్రసన్నకుమారి ప్రారంభించారు. స్టేట్ కౌన్సిలర్ పి.విద్యా సాగర్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధానకార్యదర్శి నున్న ఆంజనేయులు, ప్రెసిడెంట్ వై.వి.రావు, ఆదిలక్ష్మి, టాని, గౌరవాధ్యక్షులు సిహెచ్.రాఘవయ్య, భోగేశ్వరరావు, శివకుమార్, రవీంద్ర ప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### చిరస్మరణీయురాలు సావిత్రిబాయిపూలే




భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో జనవరి 3న జరిగింది. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఐద్వా జిల్లా నాయకురాలు వనలక్ష్మి మాట్లాడుతూ సమాజం అభివృద్ధివైపుగా మార్పు చెందడం, ప్రత్యేకించి స్త్రీల స్థితి గతులు మార్పుచెందడం అనేది విద్య ద్వారానే సాధ్యపడుతుందని దృఢంగా నమ్మి, భర్త జ్యోతిరావుపూలే ప్రోత్సాహంతో మహిళల విద్యా భివృద్ధికి విశేష కృషి చేసిందని చెప్పారు. మహిళల పట్ల వివక్షపోయే విధంగా ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా కృషి చేయాలని అన్నారు.

మహిళా కన్వెన్షన్ కో-కన్వీనర్ సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని, దీనికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పారు.

మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ మహిళలు అధ్యయనం చేసే అలవాటును పెంచుకోవాలని చెప్పారు. కులం, మతం లాంటి విషయాలలో మహిళల పట్ల ఉన్న వివక్షను గ్రహించి దానిని తొలగించడానికి సావిత్రిబాయిపూలే విద్య ద్వారా ప్రయత్నం చేశారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మహిళా కన్వెన్షన్ సభ్యులు ఎస్‌కె

షకీలాబేగం, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట :**



గుంటూరు జిల్లాలోని అచ్చంపేట మండలంలో యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి 3న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చంపేటనందు సావిత్రిబాయిఫూలే జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎ.నాగకుసుమ కుమారి సమన్వయ కర్తగా వ్యవహరించారు. యుటియఫ్ మండల సహాధ్యక్షులు వినీల, మహిళా కార్యదర్శి డి.ధనలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాల్ కె.లక్ష్మి, యుటియఫ్ కార్యకర్తలు సౌజన్య, పి.పద్మలత, ఝాన్సీ, ఉపాధ్యా యినీలు మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.శ్రీనివాసరావు, షేక్ అహ్మద్, యుటియఫ సీనియర్ నాయకులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు యుటియఫ్ హర్షం**



సావిత్రిబాయిఫూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి, జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయిని మహిళా విద్యకొరకు చేసిన కృషి ఫలితంగానే నేటి మహిళలు సమాజంలో గౌరవంగా జీవించగలుగుతున్నారన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు గత సంవత్సరం మహిళా ఉపాధ్యాయులతో సంతకాలను సేకరించి పంపడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సావిత్రిబాయిఫూలే జయంతి జనవరి 3ను రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల యుటియఫ్ మహిళా విభాగం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మంజుల, తులశమ్మ, ఉమ, విజయలక్ష్మి, మహేశ్వరి, సుమలత, ఉమాదేవి, శాంతకుమారి, హసీనా, నాగలక్ష్మి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని నేత ముత్తారావుకు ఘననివాళి



అమరజీవి పిబి ముత్తారావు తన జీవితమంగా పేదల కోసం పోరాడారని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక నారాయణపురంలో ముత్తా రావు ఇంటి వద్ద జరిగిన ఆయన సంస్మరణ సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు అధ్యక్షత వహిం చారు. తొలుత ముత్తా రావు చిత్రపటానికి యుటిఎఫ్, వివిధ ప్రజా సంఘాల, పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1953 నుండి 1972 వరకు ఉపాధ్యాయ ఉమ్మడి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా, 1974 నుంచి 1983 వరకు యుటిఎఫ్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షునిగా ముత్తారావు విశిష్ట సేవలందించారని తెలిపారు. వారి ఆశయాల బాటలో నడవడమే వారికిచ్చే ఘనమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి, మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.పుల్లయ్య, సీనియర్ నాయకులు టి.వెంకట్రావు, వి.జానకిరామ్, కె.బ్రహ్మాజీరావు, జి.ఆంజ నేయులు, ఆర్.ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, హైకోర్టు సీనియర్ న్యాయవాది అప్పారి సత్యప్రసాద్, సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబిరాణి, ప్రజాశక్తి మేనేజర్ టి.సూర్యప్రకాష్, మాజీ ఎంఎల్‌సి రౌతు సూర్య ప్రకాశరావు, వైసిపి నాయ కులు జక్కంపూడి విజయ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు అంకం గోపి, సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎస్. ఎస్.మూర్తి, మాజీ ఉప విద్యాశాఖాధికారి కె. శ్రీరామ మూర్తి సీనియర్ నాయకులు గోపయ్య, ఎ.ఉమామహేశ్వ రరావు, సి.హెచ్. సత్యనారా యణరాజు, కె. వీరభద్రరావు, జయరాజ్, కొంపెల్ల సూర్య నారాయణ తదితరులు హాజరై నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. జిల్లా నాయకులు జి. ప్రభాకరవర్మ, కె.వి.ప్రసాద్‌బాబు, ఎస్. జ్యోతిబసు, బేతినీడి శ్రీనివాసరావు, ఇ. చైతన్యకిరణ్, ఎం. విజయగౌరి, ఎన్.విశ్వనాథ్, జె. సత్యనారాయణ, టి.జి. వాషింగ్టన్, ఎ.ఫరీష్, పి.నాగేశ్వర రావు, ఎం.ఆర్.సి. మోహన్, చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, వి. వెంకటరమణ, ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కామేశ్వ రరావు ఆహ్వానం పలకిన ఈ సంస్కరణసభకు ముత్తారావు తనయుడు పి. మురళీకృష్ణ వందన సమర్పణ చేసారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులు
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.882/(డి1-4)/ఐవి/2011-1, తేది.12.12.2016**
2. బాషా పండితుల పోస్టుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులు
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.882/(డి1-4)/ఐవి/2011-2, తేది.12.12.2016**
3. ఉప విద్యాశాఖాధికారుల డిప్యుటేషన్ ఉత్తర్వులు నిలుపుదల ఉత్తర్వు
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.186/2-1/2016, తేది.14.12.2016**
4. పాఠశాలల్లో గణితోత్సవం నిర్వహణ ఉత్తర్వు
**ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరు ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.443/బి2/సి & టి/ ఎస్‌సిఇఆర్‌టి/2015; తేది.15.12.2016.**
5. ఉపవిద్యాశాఖాధికారుల పోస్టులలో పూర్తి అదనపు బాధ్యతలతో అధికారుల నియామక ఉత్తర్వు
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.20/2/2015, తేది.26.12.2016**
6. మున్సిపల్ పాఠశాలల్లో అన్ని క్యాటగిరీ పోస్టులను మున్సిపల్ ఎడ్యుకేషన్ సర్వీస్ రూల్సులో చేర్చుట గురించి ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.318; తేది.07.12.2016.**
7. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్-2016 ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.320; తేది.07.12.2016.**
8. మున్సిపల్ పాఠశాలల్లో అన్ని క్యాటగిరీ పోస్టులను మున్సిపల్ ఎడ్యుకేషనల్ సర్వీస్ రూల్సులో చేర్చుట గురించి ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.321; తేది.07.12.2016.**
9. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్-2016 ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.322; తేది.07.12.2016.**
10. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీస్‌రూల్స్ - 2016 ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.323; తేది.07.12.2016.**
11. విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీస్‌రూల్స్ - 2016 ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.324; తేది.07.12.2016.**
12. 2016-17 నుండి అన్ని మున్సిపల్ పాఠశాలలను ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా మార్పు ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.14 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తేది.02.01.2017.**
13. మున్సిపల్ పాఠశాలలను, ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా మార్చుటకు మార్గదర్శకాల ఉత్తర్వు
**జిఓ ఆర్‌టి నం.27; తేది.03.01.2017**
14. మున్సిపల్ పాఠశాలలను, ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా మార్చుటకు మరికొన్ని మార్గదర్శకాల ఉత్తర్వు
**సర్క్యులర్ మెమో నం.7176/డి1/2016; తేది.05.01.2017**

## పాఠకులకు గమనిక :

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని ఇటీవల పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగు తున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించ డానికి పోస్టల్ డిపార్టుమెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం.

– సంపాదకవర్గం





**2017 యుటియఫ్ డైరీ**

**ఆకర్షణీయమైన డిజైను, మన్నికైన బైండింగ్, నాణ్యమైన పేపర్, విలువైన సమాచారంతో విడుదలైంది. డైరీలో మొదటి వంద పేజీలలో విద్యారంగ, ఉపాధ్యాయ వృత్తిపరమైన అంశాలకు సంబంధించిన సమాచారం పొందుపరచ బడింది. డైరీతోపాటు అధ్యాపక దర్శిని 50 (2016లో వెలువడిన జిఓల పుస్తకం), రంగులవాల్ క్యాలెండర్ ఉచితం.**

**కావలసిన వారు యుటియఫ్ జిల్లా శాఖను లేదా బాధ్యులను సంప్రదించండి.**